అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 333 | 12-01-2026 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## రెండేళ్లలో చేసిన మోసం

# చాలు.. పాలనపై దృష్టి పెట్టు

వార్త 2లో

బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగే నాటికి రాష్ట్రంలో రూ. 3. 5లక్షల కోట్లు అప్పు ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఈ అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని ఆయన సోదాహరణగా వివరించారు. ఈ అప్పుల విషయంలో తమపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.

## సంక్రాంతి పండుగతో ఖాళీ

# అవుతున్న హైదరాబాద్..

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. భాగ్యనగరం పల్లె బాట పడుతుంది. ఈ ఏడాది కూడా అదే దృశ్యం పునరావృతమ వుతోంది. నగరంలోని ప్రధాన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. గడిచిన మూడు రోజుల్లోనే నగరం నుంచి సుమారు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తమ స్వగ్రామాలకు తరలివెళ్లారు.



## కాంగ్రెస్‌కు అవినీతి కావాలి..

# మోదీకి అభివృద్ధి కావాలి: రాంచందర్ రావు

నగరంలో నిర్వహించిన 'వీబీ జీ రామ్ జీ(వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ)' రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొన్నారు. 'వీబీ జీ రామ్ జీ' అనేది మన స్వప్నమని.. వికసిత్ భారత్ మన లక్ష్యం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మోదీ రాకతో దేశం ఆర్థికంగా ఎంతో పురోగతి సాధించిందని రాంచందర్ రావు చెప్పుకొచ్చా రు.'కాంగ్రెస్ హయాంలో దేశం ఆర్థికంగా 11 స్థానంలో ఉండేది.



వార్త 2లో

# విద్వేషక శక్తులతో నిరంతర జాగ్రత్త

**సోమనాథ్ వ్యతిరేకులపై సంఘటిత పోరు**
**గుజరాత్ సోమనాథ క్షేత్రం సభలో ప్రధాని మోడీ**
**ఆలయ పునర్నిర్మాణం పునర్వైభవం**
**జాతి గౌరవం దాడుల తీవ్రత తగ్గించే వారు దేశ వ్యతిరేకులు**

విఖ్యాత , జాతీయ ఆత్మాభిమాన సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం నచ్చని శక్తులు ఇంకా పొంచి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరించారు. ఇటువంటి దుష్టశక్తులు తిరిగి తలెత్తకుండా వారిని దెబ్బతీయాల్సి ఉందని పిలుపు నిచ్చారు. చారిత్రాత్మక అంతకు మించిన ఆధ్యాత్మిక ప్రాధాన్యత సోమనాథ మందిరానికి ఉంది.



వార్త 2లో



2 లో..

# పవన్ సనాతన ధర్మం పాటించడం రాజకీయ వ్యూహమే

గతంలో తనను కమ్యూనిస్టుగా చెప్పుకున్నారని గుర్తు చేసిన నారాయణ ఉప ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఇలా చేయడం రాష్ట్రానికి దురదృష్టకరం అనిఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడంపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ఎస్ఎల్‌బిసి నిర్మాణానికి

# యుద్ధప్రాతిపదికన చర్యలు: ఉత్తమ్

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బిసి) ప్రాజెక్టు నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బిసి పనుల పురోగతిపై ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజినీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్ పలువురు ఇంజినీరు ఈ సమీక్షలో పాల్గొన్నారు.



## అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది

# ఎవరు?: హరీష్ రావు

హైదరాబాద్:

టికెట్ల పెంపు విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసినా.. ఈ ప్రభుత్వం తీరు మారకపోవడం శోచనీయం అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఒక వైపు అసెంబ్లీ సాక్షిగా సొంత డబ్బా.. మరొక వైపు క్షేత్రస్థాయిలో అడ్డగోలు నిర్ణయాలని, చెప్పేదొకటి, చేసేది మరొకటి.. పేపర్లలో కలరింగ్ ఇచ్చేది ఇంకొకటి అని విమర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి అసలు మీరు నడుపుతున్నది సర్కారా.. లేక సర్కస్ కంపెనీనా..అని అసెంబ్లీ వేదికగా ఏమని ప్రగల్భాలు పలికారు? అని ప్రశ్నించారు. తను ఈ సీట్లో ఉన్నంత కాలం సినిమా టికెట్ రేట్ల పెంపు ఉండదని బెనిఫిట్ షోలు ఉండవని ఎవరికీ స్పెషల్ ప్రివిలేజ్ ఇవ్వం అని మైకు పట్టుకొని ఊదరగొట్టినావని చురకలంటించారు. మరి ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎట్లా వచ్చాయని.. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచుతూ జీవోలు ఇచ్చారని మండిపడ్డారు. అసెంబ్లీలో అబద్ధాలు ఆడటం మీకు వెన్నతో పెట్టిన విద్య అని మాకు తెలుసు.. కానీ సినిమా టికెట్ల విషయంలో కూడా ఇంత నిస్సిగ్గుగా సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తారా అని ప్రశ్నించారు. ఇక సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోందని, ఒక పక్క హెూం శాఖ జీవో ఇస్తుందని.. మరోవైపు.. సినిమా మంత్రి ఏమో నాకు సంబంధం లేదని, నా దగ్గరికి ఎవరూ రాలేదు అంటారని.. ఆ శాఖకు బాధ్యత వహించాల్సిన సినిమాటోగ్రఫీ మంత్రి గారేమో.. నాకు తెలియదు.. నా ప్రమేయం లేదు.. నా దగ్గరికి ఫైల్ రాలేదు అని నిస్సహాయంగా చేతులెత్తేస్తారని ధ్వజమెత్తారు.



# రెండేళ్లలో చేసిన మోసం చాలు.. పాలనపై దృష్టి పెట్టు

## సీఎంకు కేటీఆర్ హితవు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగే నాటికి రాష్ట్రంలో రూ.3.5లక్షల కోట్లు అప్పు ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఈ అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని ఆయన సోదాహరణగా వివరించారు. ఈ అప్పుల విషయంలో తమపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రజల ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయంటే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు కేటీఆర్. ఈ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా కేటీఆర్ ఆరోపించారు. ఈ హామీలు ఎందుకు అమలు చేయడం లేదంటూ నిన్నమొన్నటి వరకు ప్రశ్నిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి నవ్వేవారని.. ఇక్కడ లంకెబిందెలు ఉంటాయని తాను వచ్చానని.. కానీ అవి ఇక్కడ లేవని రేవంత్ చెప్పారని కేటీఆర్ మండిపడ్డారు.కానీ కొత్తగా సీఎం రేవంత్ రెడ్డి ఒకటి నేర్చుకున్నారని వ్యంగ్యంగా అన్నారు కేటీఆర్. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేసి పోయాడంటూ విమర్శలు చేస్తున్నారన్నారు. అందుకే ఈ హామీలు నెరవేర్చలేకపోతున్నానని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే కేసీఆర్ అప్పులు చేసిన మాట వాస్తవమేనని ఈ సందర్భంగా కేటీఆర్ అంగీకరించారు. అంతేకాదు.. తెలంగాణలో కేసీఆర్ చేసిన అప్పుపై కాంగ్రెస్ నేతలు పలువురు పలు విధాలుగా మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు. దాంతో పార్లమెంట్‌లో బీజేపీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం స్పష్టమైన సమాధానం చెప్పిందని కేటీఆర్ గుర్తు చేశారు.అది ఏమంటే.. 2014, జూన్ 2వ తేదీన తెలంగాణ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని.. ఆ సమయంలో రాష్ట్రంలో రూ.72వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. ఆయన పదవి నుంచి దిగి పోయే సమయంలో రాష్ట్రం నెత్తి మీద ఉన్న అప్పు రూ.3.5 లక్షల కోట్లని వివరించారు. అంటే.. కేసీఆర్ పదవి చేపట్టి దిగిపోయే నాటికి చేసిన అప్పు ఎంతంటే.. రూ.72వేల కోట్ల నుంచి రూ.3.5లక్షల కోట్లు తీసివేస్తే.. రూ.2.80లక్షల కోట్లని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.కేసీఆర్ చేసిన ఈ అప్పు.. ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేశారని వివరించారు. కేసీఆర్ చేసిన ఈ ఖర్చంతా మన కళ్ల ముందు కనబడుతుందన్నారు. మరి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏం చేశారంటూ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లు.. ఇందిరమ్మ ఇళ్లు అంటూ రేవంత్ రెడ్డి అంటూ ఉంటారని.. కానీ హైదరాబాద్ పరిధిలో ఒక్క ఇందిరమ్మ ఇల్లూ ఆయన కట్టలేదన్నారు. రేవంత్‌రెడ్డి ఇల్లు కట్టే వ్యక్తి కాదని కూలగొట్టే వ్యక్తి అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.గరీబ్ వాళ్ల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని కూలగొడతారంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. అదే కాంగ్రెస్ పార్టీ నేత పట్నం మహేందర్ రెడ్డి ఇల్లు సైతం వినాయక్ సాగర్‌లో అక్రమంగా నిర్మించారని.. దీనిని ఎందుకు కూలగొట్టడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని వరస ప్రశ్నలు సంధించారు. ఆ ప్రాంతంలో పెద్దపెద్ద నేతల ఇళ్లు అక్రమంగా నిర్మించారని.. మరి వారి ఇళ్లు ఎందుకు కూల్చడం లేదంటూ కేటీఆర్ నిలదీశారు.పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేలపై ఈ సందర్భంగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్‌లో ప్రకాష్‌గౌడ్ ఉంటే.. పార్టీ కార్యక్రమానికి ఎందుకు రాలేదంటూ సం దేహం వ్యక్తం చేశారు. పందిలాగా వందేళ్లు బతకొద్దు.. నంది లెక్క నాలుగేళ్లు బతికినా చాలు అంటూ పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. రెండేళ్లలో చేసిన మోసం చాలని.. పాలనపై దృష్టి పెట్టాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా హితవు పలికారు.

# కాంగ్రెస్‌కు అవినీతి కావాలి.. మోదీకి అభివృద్ధి కావాలి: రాంచందర్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నగరంలో నిర్వహించిన 'వీబీ జీ రామ్ జీ(వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ)' రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొన్నారు. 'వీబీ జీ రామ్ జీ' అనేది మన స్వప్నమని.. వికసిత్ భారత్ మన లక్ష్యం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మోదీ రాకతో దేశం ఆర్థికంగా ఎంతో పురోగతి సాధించిందని రాంచందర్ రావు చెప్పుకొచ్చా రు.'కాంగ్రెస్ హయాంలో దేశం ఆర్థికంగా 11 స్థానంలో ఉండేది. మోదీ వచ్చాక ఆర్థికంగా 4వ స్థానంలోకి వచ్చాం. త్వరలో మొదటి స్థానంలోకి వస్తాం. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. ఆ సంస్కరణల్లో భాగమే వీబీ జీ రామ్ జీ. గ్రామీణ ప్రాంతంలో ఖర్చుచేస్తున్న నిధులు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయనేది స్పష్టంగా తెలుస్తుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం లక్ష కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ వచ్చాక రూ.8 లక్షల కోట్లు ఖర్చు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్, ఒడిశా, బెంగాల్‌లలో పెద్దఎత్తున అవినీతి జరిగింది. దానిని అరికట్టేందుకే ఈ మార్పు. పాలనలో పారదర్శకత తీసుకొచ్చేందుకే ఈ కొత్త చట్టం. రాష్ట్రాలు భాగస్వామ్యం వహించినప్పుడే బాధ్యత పెరుగుతుంది' అని రాంచందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై రాంచందర్ రావు విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్‌కు అవినీతి కావాలి. అవినీతి చేసేందుకే కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. రేవంత్ రెడ్డి.. మీరు అడగాల్సింది మోదీని కాదు, రాహుల్‌ను. బీజేపీ తీసుకొచ్చే ప్రతి పథకాన్నీ వ్యతిరేకించడం రాహుల్ గాంధీకి పరిపాటిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వానికి 40 శాతం కేటాయిస్తే తప్పేంటి?. కాంగ్రెస్‌కు నిజంగా సిగ్గుంటే రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు మహాత్మాగాంధీ పేరు పెట్టండి. మోదీకి మంచిపేరు వస్తుందన్న ఉద్దేశంతోనే వ్యతిరేకిస్తున్నారు. గ్రామగ్రామాన తిరిగి కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మోదీ లేకుంటే ప్రజలకు ఉచిత బియ్యం, జాతీయ రోడ్లు వచ్చేవా?. యూనివర్సిటీల భూములు, ఇండస్ట్రియల్ భూములను లాగేసుకుంటున్నారు.

# విద్వేషక శక్తులతో నిరంతర జాగ్రత్త

**సోమనాథ్ వ్యతిరేకులపై సంఘటిత పోరు**

**గుజరాత్ సోమనాథ క్షేత్రం సభలో ప్రధాని మోడీ**

**ఆలయ పునర్నిర్మాణం పునర్వైభవం**

**జాతి గౌరవం దాడుల తీవ్రత తగ్గించే వారు దేశ వ్యతిరేకులు**

సోమనాథ్ : విఖ్యాత , జాతీయ ఆత్మాభిమాన సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం నచ్చని శక్తులు ఇంకా పొంచి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరించారు. ఇటువంటి దుష్టశక్తులు తిరిగి తలెత్తకుండా వారిని దెబ్బతీయాల్సి ఉందని పిలుపు నిచ్చారు. చారిత్రాత్మక అంతకు మించిన ఆధ్యాత్మిక ప్రాధాన్యత సోమనాథ మందిరానికి ఉంది. ఈ ఆలయ పునరుజ్జీవం రుచించిన వారు మన మధ్యనే చురుగ్గా తిరుగుతున్నారు. ఈ దశలో దేశ ప్రజలు జాగరూకతతో ఉండాలి. వారిని ఓడించేందుకు సంఘటితం, పటిష్టం కావాల్సి ఉందని తెలిపారు. ఆదివారం గుజరాత్‌లోని సోమనాథ్‌లో జరిగిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు. గిర్ సోమనాథ్ జిల్లాలో ఈ ఆలయం నెలకొని ఉంది. తరచూ ఈ ఆలయం పరాయి పాలకుల దాడులకు, ఆక్రమణదారుల దొంగదెబ్బలకు గురైంది. ూశ్రీంశీ =ఝుం – చైనా మాంజా చుట్టుకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు ూంజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు ట్రావెల్ గైడ్ సేవలు సోషల్ మీడియా మార్కెటింగ్ రాజకీయ విశ్లేషణ సేవ సినిమా టికెట్లు టెక్నాలజీ ట్రెండ్స్ జిల్లా వార్తల సేవ అంతర్జాతీయ వార్తలు హోమ్ పేజీ యాక్సెస్ వీడియో ప్రొడక్షన్ సేవలు అయితే ఇదే క్రమంలో మన సంకల్పబలంతో ఆలయ మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనులు సాగుతూ వచ్చాయి. తొలి సారి ఈ ఆలయంపై దాడి జరిగి వేయి సంవత్సరాలు పూర్తి అవుతున్న దశలో సోమనాథుడి కోసం ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రధాని తెలిపారు. ఖడ్గం ఝుళిపింపులతో జనం హృదయాలను జయించలేరని సోమనాథ్ ఆలయం నిరూపించిందని వ్యాక్యాణించారు. భారతీయ నాగరికత సంబంధిత వైభవం మొక్కవోనిది. మహనీయం అయినది. దీనిని సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంతో మనం నిరూపితం చేసుకున్నామని, ఇప్పుడు జరిగే కార్యక్రమాలు జాతికి గర్వకారణం అన్నారు. భగవాను శివుడి నిలయం అయిన సోమనాథ్ ఆలయం దేశ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిందని వివరించారు. ఒక ధ్వంసరచనను లెక్కచేయకుండా జాతి సంకల్పబలంతో ఏ విధంగా తిరిగి పూర్వ వైభవం సంతరించుకునేలా చేసుకున్నామనేది ఈ మందిరం చెపుతుందని ప్రధాని తెలిపారు. విద్వేషకర శక్తులు ఆలయంపై విరుచుకుపడితే కొందరు దీనిని తమ సంకుచిత బుద్ధితో ఇది అత్యంత సాధారణ విషయం అని కొట్టిపారేశారని ప్రధాని మోడీ కాంగ్రెస్ పూర్వపు నేతలపై పరోక్ష విమర్శలకు దిగారు. ూశ్రీంశీ =ఝుం – సినిమా టికెట్ రేట్ల పెంపుపై నారాయణ ఆగ్రహం మతపరమైన ద్వేషంతోనే దాడులు , ధ్వంసం మతపరమైన ద్వేషంతోనే ఆలయంపై దాడులు జరిగితే అదేమీ లేదనే రీతిలో చరిత్రను వక్రీకరించారు. అక్కడ జరిగింది కేవలం ఓ దొమ్మి, నిధులు నిక్షేపాల దోపిడికి సాగిన చర్య అని ప్రచారం చేశారని విమర్శించారు.

# సంక్రాంతి పండుగతో ఖాళీ అవుతున్న హైదరాబాద్..

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. భాగ్యనగరం పల్లె బాట పడుతుంది. ఈ ఏడాది కూడా అదే దృశ్యం పునరావృతమవుతోంది. నగరంలోని ప్రధాన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. గడిచిన మూడు రోజుల్లోనే నగరం నుంచి సుమారు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తమ స్వగ్రామాలకు తరలివెళ్లారు.



### బస్టాండ్ల వద్ద భారీ రద్దీ..

భాగ్యనగరం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఇతర జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన కూడళ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రధాన కేంద్రాలైన దిల్‌సుక్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, జేబీఎస్ బస్టాండ్లలో ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయినప్పటికీ.. సమయానికి బస్సులు రాకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### బస్టాండ్లలో కిక్కిరిసిన ప్రయాణికులు..

స్వగ్రామాలకు వెళ్లేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరడంతో బస్టాండ్లన్నీ రద్దీగా మారాయి. టిక్కెట్లు దొరక్క, బస్సుల కోసం గంటల తరబడి వేచి చూస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలతో వచ్చిన వారైతే.. మరిన్ని తీవ్ర అవస్థలు పడుతున్నారు.

### రైళ్లు, బస్సుల్లో 'నో వేకెన్సీ'..

ప్రయాణికుల డిమాండ్ భారీగా పెరగడంతో రేపటి వరకు బస్సులు, రైళ్లలో అన్ని రిజర్వేషన్లు పూర్తిగా ఫుల్ అయ్యాయి. ఆన్‌లైన్, కౌంటర్ రిజర్వేషన్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఆర్టీసీ, రైల్వే శాఖలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నప్పటికీ, ప్రయాణికుల సంఖ్యకు అవి సరిపోవడం లేదు. రేపటి వరకు అన్ని ప్రధాన రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు పూర్తిగా నిండిపోయాయి.

### సమయానికి రాని బస్సులు..

సమయానికి బస్సులు రాకపోవడం ప్రయాణికుల సమస్యలను మరింత పెంచుతోంది. షెడ్యూల్ ప్రకారం బస్సులు నడవకపోవడంతో బస్టాండ్లలో గందరగోళం నెలకొంది. కొన్నిచోట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశ్నించారు.

### అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి..

ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రద్దీని నియంత్రించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

### ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ..

రిజర్వేషన్లు దొరక్కపోవడంతో చాలా మంది ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్నే అవకాశంగా తీసుకుని.. ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వాహనాల్లో సీట్లు దొరకని ప్రయాణికులు చేసేదేమీ లేక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అదునుగా చేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు.. సాధారణ చార్జీల కంటే మూడు రెట్లు అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికుల నుంచి రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి.

### ట్రాఫిక్‌తో నరకం..

హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లే ఎగ్జిట్ పాయింట్ల వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా విజయవాడ వైపు వెళ్లే పంతంగి టోల్ ప్లాజా, వరంగల్ వైపు వెళ్లే రహదారులపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తమ ప్రయాణ సమయాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### మూడు రోజుల్లో 30 లక్షల మందికి పైగా..

అధికారిక లెక్కల ప్రకారం, గడిచిన మూడు రోజుల్లో హైదరాబాద్ నగరం నుంచి 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తరలివెళ్లినట్లు సమాచారం. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఎస్ఎల్‌బిసి నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు: ఉత్తమ్

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బిసి) ప్రాజెక్టు నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బిసి పనుల పురోగతిపై ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజినీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్ పలువురు ఇంజినీరు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి పనుల పునఃప్రారంభం, సంబంధిత అంశాలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని అన్నారు. టిబిఎం స్థానంలో ఆధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరుగుతాయని పేర్కొన్నారు. 9.8 కి.మీ సొరంగ మార్గంపై ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే పూర్తైందని తెలిపారు. భూగర్భ పరిస్థితుల అంచనాకు సపోర్ట్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. సొరంగ మార్గం రెండువైపులా తవ్వకాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రపంచంలోనే పొడవైన సొరంగ మార్గంగా ఎస్ఎల్‌బిసికి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి 25 శాతం అదనపు జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బిసి సొరంగ నిర్మాణ పనులపై ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎస్ఎల్‌బిసి పూర్తి చేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తామని అన్నారు.

# పవన్ సనాతన ధర్మం పాటించడం రాజకీయ వ్యూహమే

**మోదీ, అమిత్ షా మెప్పు కోసమే ఈ నినాదం అని విమర్శ**

**మూడు పెళ్లిళ్లు చేసుకున్న వ్యక్తికి ఆ ధర్మంపై మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్య**

**గతంలో తనను కమ్యూనిస్టుగా చెప్పుకున్నారని గుర్తు చేసిన నారాయణ**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా చేయడం రాష్ట్రానికి దురదృష్టకరం అనిఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడంపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్‌కు వ్యక్తిగతంగా సనాతన ధర్మంపై ఎలాంటి నమ్మకం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన ఈ నినాదాన్ని భుజానికెత్తుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలైన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాల ప్రశంసలు పొందడానికే పవన్ తన వేషభాషలను మార్చుకుని సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని నారాయణ విశ్లేషించారు.పవన్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ నారాయణ మరింత ఘాటుగా వ్యాఖ్యానించారు. సనాతన ధర్మంలో విడాకులకు స్థానం లేదని చెబుతూ, మూడుసార్లు వివాహం చేసుకున్న పవన్ కల్యాణ్ ఆ ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పవన్ జీవన విధానం సనాతన ధర్మ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, అలాంటి వ్యక్తి దాని గురించి ప్రచారం చేసే నైతిక అర్హతను కోల్పోయారని అన్నారు. ఆయన విధానాలు, వ్యక్తిగత జీవితం ఆ ధర్మానికి వ్యతిరేకంగా ఉన్నాయని స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్ ఒకప్పుడు తనది కమ్యూనిస్టు భావజాలమని చెప్పేవారని, తనతో తరచూ సమావేశమై రాజకీయ అంశాలు చర్చించేవారని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో అవకాశాలను బట్టి సిద్ధాంతాలు మార్చే వ్యక్తిగా పవన్‌ను అభివర్ణించారు. ఒకప్పుడు ప్రగతిశీల భావాలు పలికిన వ్యక్తి, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి తిరోగమన భావజాలమైన సనాతన ధర్మాన్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ తన వైఖరిని మార్చుకోకపోతే, అభ్యుదయవాదులైన ప్రజలు ఆయనకు తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు. తన రాజకీయ వ్యూహంలో భాగంగానే పవన్ కమ్యూనిస్టులకు దూరమై, ఇప్పుడు బీజేపీ అజెండాను అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# భారత్‌పై దాడులకు వేలమంది బాంబర్లు సిద్ధం...

**కలకలం రేపుతున్న మసూద్ అజహర్ ఆడియో!**

**భారత్‌పై దాడులకు సిద్ధంగా వేలాది మంది బాంబర్లు**

**జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పేరిట ఆడియో క్లిప్ వైరల్**

**నిజమైన సంఖ్య చెబితే ప్రపంచం షాకవుతుందంటూ హెచ్చరిక**

**సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (జీవవీ) చీఫ్ మసూద్ అజహర్‌దిగా చెబుతున్న ఓ కొత్త ఆడియో రికార్డింగ్ ఆదివారం ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. భారత్‌పై దాడులకు వేలాది మంది ఆత్మాహుతి దళ సభ్యులు సిద్ధంగా ఉన్నారంటూ అందులో చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఆడియో క్లిప్‌లో, వెయ్యి మందికి పైగా ఆత్మాహుతి బాంబర్లు ఏ క్షణంలోనైనా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని అజహర్ చెప్పినట్టుగా ఉంది. "వీళ్లు ఒకరు, ఇద్దరు, వంద కాదు.. వెయ్యి మంది కూడా కాదు. అసలు సంఖ్య చెబితే ప్రపంచ మీడియాలో రేపు పెను సంచలనం అవుతుంది" అని అందులో హెచ్చరించాడు. తమ యోధులు ప్రాపంచిక సుఖాల కోసం కాకుండా 'షహాదత్ణ (అమరత్వం) కోసం సిద్ధంగా ఉన్నారని కూడా ఆ వాయిస్ పేర్కొంది.అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పటిది, దీని ప్రామాణికత ఎంతవరకు నిజమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిని స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన మసూద్ అజహర్, పాకిస్థాన్ గడ్డపై నుంచి భారత్‌పై విషం చిమ్ముతూ అనేక ఉగ్రదాడులకు కుట్ర పన్నిన విషయం తెలిసిందే. 2001 పార్లమెంట్ దాడి, 2008 ముంబై దాడులతో సహా పలు భారీ ఉగ్రవాద ఘటనలకు ఇతడే ప్రధాన సూత్రధారి. 'ఆపరేషన్ సిందూర్ణలో భారత బలగాల చేతిలో భారీగా నష్టపోయిన తన సంస్థకు మళ్లీ ఊపు తేవడానికే అజహర్ ఈ బెదిరింపులకు దిగి ఉంటాడని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం ప్రచారం కోసం చేస్తున్న ఓ ఉత్తుత్తి బెదిరింపుగానే వారు అభివర్ణిస్తున్నారు.

# చిరంజీవి సినిమాపై నెగెటివ్ ప్రచారాన్ని అడ్డుకునేలా కోర్టు ఉత్తర్వులు

**కోర్టు తీర్పుపై హ్యాపీ, శాడ్ అంటూ స్పందించిన విజయ్ దేవరకొండ**

**'డియర్ కామ్రేడ్ణ నుంచే తనపై ఆర్గనైజ్డ్ ఎటాక్స్ జరిగాయన్న విజయ్**

**మెగాస్టార్‌కే ఈ పరిస్థితి రావడంపై ఆవేదన**

**ఇప్పటికైనా ఈ సమస్య బయటకు రావడం సంతోషమన్న హీరో**

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపై వ్యవస్థీకృత నెగెటివ్ ప్రచారాన్ని అడ్డుకుంటూ కోర్టు ఇచ్చిన తీర్పుపై యంగ్ హీరో విజయ్ దేవరకొండ స్పందించారు. ఈ పరిణామంపై కొంత సంతోషంగా, కొంత విచారంగా ఉందంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సినిమాపై దురుద్దేశపూర్వక రేటింగ్‌లు, సమీక్షలను నిరోధించేలా కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా విజయ్ దేవరకొండ ఒక పోస్ట్ పెట్టారు. "ఈ వార్త చూడగానే సంతోషం, బాధ రెండూ కలిగాయి. ఎంతోమంది కష్టం, కలలు, డబ్బు దీనివల్ల రక్షించబడుతున్నందుకు సంతోషంగా ఉంది. కానీ మనవాళ్లే ఇలాంటి సమస్యలు సృష్టిస్తున్నారనే వాస్తవం బాధ కలిగిస్తోంది" అని పేర్కొన్నారు.తన 'డియర్ కామ్రేడ్ణ సినిమా విడుదల సమయం నుంచే ఇలాంటి ఆర్గనైజ్డ్ దాడులను గమనిస్తున్నానని విజయ్ గుర్తుచేశారు. "ఇన్నాళ్లూ నా గొంతు ఎవరికీ వినిపించలేదు. మంచి సినిమాను ఎవరూ ఆపలేరని నాకు చెప్పారు.

# ఈ మట్టి నీది కాదురా ప్రోమో సాంగ్ విడుదల




అక్షర కలం నిర్మల్

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన యువకులు మారుమూల గ్రామంలో తల్లి తండ్రులను బయటకు దోబ్బుతున్నారని బాగా చూసుకోవడం లేదని ఇలాంటి పాటను చూసి మారుతారని అందుకే తండ్రి ఎమోషనల్ సాంగ్ గ్రామీణ ప్రాంతాలలో చూసి మారండి ఇలా ఉండకూడదు అని ఈ మట్టి నీది కాదురా ప్రోమో సాంగ్ తిసమని కొత్తపేట గ్రామానికి చెందిన ప్రొడ్యూసర్ రూప శ్రీనివాస్ అన్నారు. ఖానాపూర్ అజాయ్ చేతుల ముందుగా విడుదల చేసారు..

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.



అక్షర కలం నిర్మల్

ఆదివారం కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, సంఘు నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. పలువురు మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాధల్ని తెలిపిన వారిమవుతామన్నారుఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సంఘ నాయకులు, ఇతర అధికారు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైత్రి హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం...






అక్షర కలం నిర్మల్

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లపూర్ గ్రామంలో ఉచిత మెగా శిబిరంలో 10 వైద్య నిపుణులతో 500 నుండి 1000 మంది వరకు ఆరోగ్య పరిక్షలు చూపించుకొని మందులు తీసుకొని పోయిన గ్రామస్థులు..

# పుల్లూరు బండ జాతరకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా పూజల హరికృష్ణకు ఆహ్వానం

అక్షర కలం సిద్ధిపేట జనవరి11: ఈ నెల 17 నుండి 24 వరకు సిద్ధిపేట్ రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామంలో నిర్వహించినున్న శ్రీ సుదర్శన నరసింహ యాగ మహోత్సవం బండ జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా కోరుతూ, ఆలయ కమిటీ వారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణకి కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు బండ ఆలయ చైర్మన్ కనకయ్య ఆలయ కమిటీ సభ్యులు దేవిరెడ్డి, ఒగ్గు యాదయ్య, గొడుగు రవి, పర్వ రాములు, కిష్టయ్య, చిన్న కోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్, రాములు బుగ్గ రాజేశ్వర చైర్మన్ కరుణాకర్ భాగన్న, వాహబ్, నాంచార్పల్లి సర్పంచ్ పురుమాండ్ల నర్సింహా రెడ్డి, ఎర్ర మహేందర్, కృష్ణమూర్తి, రషద్, రమేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పీడిత వర్గాల పోరాట యోధుడు ఓబన్న...

## - బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం....

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, జనవరి 11 (అక్షర కలం):-





పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. , వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం ని ం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారూ. బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న చేసిన పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వడ్డే ఓబన్న 219వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,వడ్డెర సంఘం ల ఆధ్వర్యంలో కలిపి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ . జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు, జిల్లా అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్, సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



అక్షర కలం సిద్దిపేట జనవరి 11: జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాలను రేవంత్ ప్రభుత్వం రద్దు చేయాలని కుట్రలకు తెరలేపుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల ఆకాంక్ష మేరకు కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో సిద్దిపేట జిల్లాను రద్దు చేయాలని చూస్తుందని ఆరోపించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సిద్దిపేట జిల్లా నుండి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వేరు చేస్తామనడం వెనక సిద్దిపేట జిల్లా రద్దు అనే కుట్ర దాగి ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి సిద్దిపేట జిల్లా ఏర్పాటుకు పోరాటాలు జరిగాయని అయినప్పటికిని ఉమ్మడి రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ఏర్పాటు సాధ్యం కాలేదు అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజల సౌకర్యార్థమే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లా ఏర్పాటు చేసుకొని సమీకృత కలెక్టర్ కార్యాలయం గత ప్రభుత్వం నిర్మించింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పేరును లేకుండా చేస్తామని ప్రకటించిన విధంగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను నీరుగారుస్తూ జిల్లాలను రద్దుచేసే యోచనలో రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి సిద్దిపేట జిల్లాపై కుట్రలు చేసి జిల్లాను రద్దుచేసి ఆలోచన ఉంటే ఇప్పటికైనా దాన్ని మానుకోవాలని లేనిపక్షంలో జిల్లా ప్రజల చేతిలో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదని హెచ్చరించారు. ప్రజల దృష్టి మరలించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి వాటికి తెర లేపుతుందన్నారు. సిద్దిపేట జిల్లా రద్దు పై ప్రజల లో నెలకొన్న ఆందోళన లను నివృత్తి చేయాల్సిన అవసరం అధికార పార్టీ నాయకులపై ఉందన్నారు. జిల్లా రద్దు విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, మంత్రులు గాని స్పష్టమైన ప్రకటన చేయాలని లేకుంటే కాంగ్రెస్ నాయకులను జిల్లాలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, కాముని శ్రీనివాస్, మోహన్ లాల పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేసిన మీసం మహేందర్ యాదవ్



అక్షర కలం సిద్దిపేట జనవరి 11:

సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన కామ భూమయ్య కుటుంబానికి చేయూతగా చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో వున్నా పేద కుటుంబాన్ని ఆదుకున్నప్పుడే మన జీవితానికి ఒక పరమార్ధం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లీపూర్ కాంటెస్టేడ్ సర్పంచ్ అభ్యర్థి మంకాళి యాదగిరి, ఉప సర్పంచ్ కోలనుపాక శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబెర్ మహంకాళి మహేష్, మాజీ సర్పంచ్ కామ నీలయ్య,నాయకులు పిల్లి బాబు, కోడెల నాగరాజు, వంతడుపుల బాబు, ద్యాగల భూమయ్య, ఎర్ర బాలయ్య,ఇర్మల్ల ముత్యం, ఉడుతా శ్రీనివాస్, గొట్ల నాగరాజు, కామ మహేష్ బాబు,వంతడుపుల ఎల్లయ్య, లింగంపల్లీ రాజయ్య, పొట్ల అజయ్,రవి,నితిన్, శ్రీను గ్రామస్తులు బోనాల మధు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా టీఎస్ జిహెచ్ఎంఎ రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ లను ఆవిష్కరించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి .

నిర్మల అక్షర కలం

నిర్మల్ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ లను, మరియు నిర్మల్ జిల్లా రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి నుంచి బహుమతులు స్వీకరించనున్న వర్గల్ నవోదయ విద్యార్థిని విద్యార్థినిలు.

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 11 :

జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్ ,సిద్దిపేట్ జిల్లా లోని ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు ఈనెల 15వ తేదీన పార్లమెంట్ హౌస్ ,న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో శ్రీ అర్జున్ రామ్ మేఘవల్, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి, భారత ప్రభుత్వం చేతుల మీదుగా బహుమతులను అందుకోనున్నారని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ దాసి రాజేందర్ ఆదివారం తెలియజేశారు. గత సంవత్సరము 2025 ఫిబ్రవరి నెలలో జవహర్ నవోదయ విద్యాలయ, నాగపూర్ జిల్లా మహారాష్ట్రలో జరిగిన 26వ జాతీయ యువ పార్లమెంట్ పోటీలో పాల్గొన్న సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకుగాను ఈ 8 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేయడమైందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి .కుమారి పి వైష్ణవి స్పీకర్, మాస్టర్ అభినవ్ ప్రతిపక్ష నేత,కుమారి కే వైశాలి ఆర్థిక శాఖ మంత్రి , మాస్టర్ బెన్హర్పాల్ వ్యవసాయ శాఖ మంత్రి , మాస్టర్ రామ్ చరణ్ పర్యావరణ శాఖ మంత్రి,కుమారి పి శ్రీమణి ప్రతిపక్ష సభ్యురాలు, మాస్టర్ ఆదినాథ్ ప్రధానమంత్రి మరియు టి నక్షత్ర ప్రతిపక్ష సభ్యురాలు. ఆ పోటీలో న్యాయనిర్నేతలుగా వ్యవహరించిన శ్రీ కృపాల్ తుమానే మహారాష్ట్ర విధానమండలి సభ్యులు, శ్రీమతి సంగీత సహాయ సంచాలకులు నవోదయ విద్యాలయ సమితి పూణే ప్రాంతీయ కార్యాలయం మరియు శ్రీ ఏ బి ఆచార్య ,డిప్యూటీ సెక్రటరీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వీరి ప్రతిభను మరియు అత్యుత్తమ ప్రదర్శనను అభినందించారన్నారు. బహుమతులను గైకొనడానికి ఈనెల 13వ తేదీ వారు న్యూ ఢిల్లీకి శ్రీ దాసి రాజేందర్ ప్రిన్సిపల్ ,శ్రీ జిఎస్ఆర్ భాస్కర్ సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు మరియు శ్రీమతి సుసాన్ జాన్ ఆంగ్ల అధ్యాపకురాలు ఎస్కార్ట్ టీచర్స్ నేతృత్వంలో బయలుదేరుతున్నారని ఈ సందర్భంగా తెలియ చేశారు. తమ అత్యుత్తమ ప్రదర్శనతో బహుమతులను స్వీకరించనున్న విద్యార్థిని విద్యార్థులను మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు ఈ సందర్భంగా మనసారా అభినందించారన్నారు. ప్రాంతీయ స్థాయి పోటీలో పాల్గొన్నప్పుడే వీరి ప్రతిభను తాను గుర్తించానని తప్పకుండా వీరు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వగలరని ఆనాడే తాను విశ్వసించానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులు ,నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ దాసి రాజేందర్ , విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ శ్రీ మోహన్ రాథోడ్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. వారు భవిష్యత్తులో పరిణితి చెందిన గొప్ప రాజకీయవేత్తలుగా రూపాంతరం చెంది విక్సిట్ భారత్ 2047 లక్ష్యసాధనలో భాగం కావాలని సందర్భంగా వారు ఆకాంక్షించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి.

విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమీలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి



ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002–2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

## పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు.....

- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి....

- మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు...

మెదక్, జనవరి11(అక్షర కలం):-



మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి--పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్--100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# చండూరులో జోరుగా మైనర్ డ్రైవింగ్..!

సందుల్లో చక్కర్లు

తల్లిదండ్రుల అతి గారాబం

పాఠశాలలకు బైక్‌లపైనే పయనం..

బస్సులు లేకనా ? బాధ్యత లేకనా ?

అక్షరకలం, చండూరు

చండూరు మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకూ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మితిమీరుతోంది. ముఖ్యంగా 13 నుండి 18 ఏళ్ల వయసు కలిగిన మైనర్లు, పదో తరగతి చదివే విద్యార్థులు బైక్ లపై యథేచ్ఛగా తిరుగుతూ భయాందోళనలు కలిగిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ వచ్చే వయసు కాకపోయినా, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోయినా.. వారి చేతికి వాహనాలు వస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులు - బస్సుల కొరత:

చండూరు పట్టణానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి వందలాది మంది విద్యార్థులు చదువు కోసం వస్తున్నారు. అయితే, స్కూల్ సమయానికి సరైన ఆర్టీసీ, స్కూల్ బస్సు సౌకర్యం లేకపోవడం, ఉన్న బస్సుల టైమింగ్స్ 10వ తరగతి స్కూల్ వేళలకు సరిపోకపోవడంతో విద్యార్థులు ప్రత్యామ్నాయంగా బైక్ లను ఆశ్రయిస్తున్నారు. “మా ఊరి నుండి బస్సు సరిగా లేదు. మేము 10వ తరగతి చదువుతున్నాం సాయంత్రం అదనపు క్లాసులు ఉంటున్నాయి. మాకు సాయంత్రం 6 గంటల తరువాత బస్సులు ఉండవు




అందుకే బైక్ పై వస్తున్నాం” అని పలువురు విద్యార్థులు చెబుతున్నారు. ఇది నిజమైన సమస్యే అయినప్పటికీ, దీని వల్ల వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందన్నది వాస్తవం.

### తల్లిదండ్రుల అశ్రద్ధ... అతి గారాబం...

ఈ సమస్యలో ప్రధాన లోపం తల్లిదండ్రులదే అని స్పష్టంగా కనిపిస్తోంది. తమ పిల్లలు బైక్ నడుపుతుంటే చూసి మురిసిపోతున్నారే తప్ప, అది చట్టరీత్యా నేరమని, ప్రమాదకరం అని గుర్తించడం లేదు. పిల్లల మొండి పట్టుదలకో, లేక అతి గారాబంతోనో బైక్ తాళాలు పిల్లల చేతిలో పెడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రం బోరున విలపిస్తున్నారు

పోలీసులకు దొరక్కుండా సందుల్లో చక్కర్లు...

మెయిన్ రోడ్లపై వస్తే పోలీసులు పట్టుకుంటారన్న భయంతో, ఈ మైనర్ రైడర్లు కాలనీల సందుల్లో నుండి అతివేగంతో దూసుకెళ్తున్నారు. ఇవి నివాస ప్రాంతాలు కావడంతో చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపై నడుస్తుంటారు. సందుల్లో అకస్మాత్తుగా దూసుకొస్తున్న ఈ బైక్ ల వల్ల స్థానికులు బెంబేలెత్తుతున్నారు.

### అవగాహన కల్పించాలి...

కేవలం మెయిన్ రోడ్లపైనే కాకుండా, పాఠశాలలు, కళాశాలల సమయాల్లో పోలీసులు ప్రతేక నిఘా ఉంచాలి. మైనర్లకు బైక్ లు ఇస్తున్న తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. బైక్ రైడింగ్ లపై అవగాహన కల్పించాలని చండూరు పట్టణ ప్రజలు, పలువురు విద్యావేత్తలు కోరుతున్నారు.

### ఆర్టీసీ, విద్యాశాఖ...

గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, స్కూల్ టైమింగ్స్ కు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులను నడపాలి. మైనర్ల డ్రైవింగ్ పై తల్లిదండ్రులు, పోలీసులు ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. లేనట్లయితే భవిష్యత్తులో చండూరు రోడ్లపై మరిన్ని అనర్థాలు జరిగే ప్రమాదం ఉందని చండూరు పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే మా లక్ష్యం

సాగునీరు విషయంలో రాజీ పడేది లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 11 అక్షర కలం

చొప్పదండి నియోజకవర్గం రెవెల్లి ప్రాంతం నుండి పెద్దపల్లి నియోజకవర్గం పెద్దాపూర్ చెరువులోకి వచ్చే కాకతీయ కాలువ రూ.25 లక్షల నిధులతో చేపట్టే మరమ్మతు పనులను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చే ఎస్కేప్ కెనాల్ అయిన డి 86 కాకతీయ కెనాల్ ఈరోజు ఆదివారం రోజున కుంగిపోవడంతో హుటాహుటిన సంబంధిత అధికారులతో కలిసి చేరుకొని కుంగిన కాలువను పరిశీలించి వెంటనే మరమ్మతులకు తగు చర్యలను తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ



రావుమాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే మా లక్ష్యమని సాగునీరు విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఒక్క రైతు కూడా సాగునీరు విషయంలో ఇబ్బంది పడకూడదని ముందస్తుగా కాకతీయ కాలువలను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తున్నామని తెలిపారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని



నియోజకవర్గంలో రైతన్నలకు ఎలాంటి వడ్ల కోతలు లేకుండా చేసిన ఘనత మాదే అని అన్నారు. గత ప్రభుత్వం సాగునీటి విషయంలో విఫలం అయ్యారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రైతు సమస్యలపై సాగునీటి విషయంలో విశ్రాంతి లేకుండా పని చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతు పండించిన పంటలో కోతలు విధించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ డి.ఈ, ఎస్.ఈ, రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెపల్లి పోచమ్మకు నివాళులర్పించిన ధూళికట్ట సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్



ఎలిగేడు జనవరి 11 అక్షర కలం

మండలంలోని ధూళికట్ట గ్రామపంచాయతీ కార్యదర్శి మాతృమూర్తి ప్రథమ వర్ధంతికి హాజరై ఆరేపల్లి పోచమ్మకు ఆదివారం నివాళులు అర్పించారు వారి చిత్రపటానికి పూలమాల వేశారు . అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్ ,వార్డ్ సభ్యులు ఉన్నారు...

## మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ

కుత్బుల్లాపూర్/ అక్షరకలం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం బాచుపల్లిలోని కేఆర్ సిఆర్ కాలనీలో పాఠశాల విద్యార్థులకు, స్థానికులకు, పిల్లలకు 300 పతంగులను పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు ఉచితంగా కైట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఈ సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుతూ అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, రచ్చ చక్రధర్, బిల్డర్స్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, కాలనీ అసోసియేషన్ సభ్యులు కృష్ణమోహన్, సతీష్, సాయిబాబా రెడ్డి, జనార్ధన్, సమీరా, దుర్గా, యూత్ కమిటీ సభ్యులు అజయ్, మురళి, పునీత్, గణేష్, హర్షిత్ లు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్

## ఆట

# వన్డేలే నా ఫ్యూచర్..

### టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదు

### విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు


దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో మొదలుపెట్టాడు. వన్డే కెరీర్ లో కోహ్లీకిది 52వ సెంచరీ. మ్యాచ్ తర్వాత, అతను టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వస్తాడా? అని గత కొంతకాలం నుంచి అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పాడు. ాంచీలో జరిగిన తొలి వన్డేలో 135 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తర్వాత, కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెడుతున్నానని స్పష్టం చేశాడు. "ఇది ఇలాగే ఉండబోతోంది, నేను ఒకే ఫార్మాట్ ఆడుతున్నాను" అని కోహ్లీ చేసిన ఈ ప్రకటన రన్ మేషిన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటన్నది తేలిపోయింది. రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేసి తన 52వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఇప్పటికీ వైట్ బాల్ కింగ్



తానేనని మరోసారి నిరూపించాడు. అతని ఇన్నింగ్స్ భారత్‌ను పటిష్ట స్థితికి వెళ్లడంతో పాటు ఉత్కంఠపోరులో విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తారా అని ప్రశ్నించగా, కోహ్లీ ఏమాత్రం సంకోచించకుండా, ఇప్పుడు తన శరీరం, మనసు అవసరాలను అర్థం చేసుకున్నానని, ప్రస్తుతం ఒకటి కంటే ఎక్కువ ఫార్మాట్‌లు ఆడటం సాధ్యం కాదని స్పష్టం చేశాడు. టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పేశాడు.కొద్ది రోజుల క్రితం, బీసీసిఐ కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తిరిగి టెస్ట్ జట్టులోకి తిరిగి తీసుకురావాలని యోచిస్తోందని వార్తలు వచ్చాయి. ఇందులో కోహ్లీ, రోహిత్ పేర్లు ఉన్నాయి. 37 ఏళ్ల వయసులో కోహ్లీ మునుపటిలా అన్ని ఫార్మాట్లలో కొనసాగలేనని భావిస్తున్నాడు. మ్యాచ్‌కు ఒక రోజు ముందు తాను పూర్తిగా విశ్రాంతి తీసుకున్నానని, తద్వారా ఎనర్జీ నిలుపుకున్నానని చెప్పాడు. తన మనస్సు చురుకుగా ఉన్నంత వరకు, శరీరం ఫిట్‌గా



ఉన్నంత వరకు, ఆట మరింత సులభం అనిపిస్తుందని" కోహ్లీ పేర్కొన్నాడు. పిచ్ ప్రారంభంలో బ్యాటింగ్‌కు ఈజీ అనిపించిందని, కానీ తర్వాత నెమ్మదించింది. అటువంటి పరిస్థితిలో, అవగాహన, షాట్ సెలక్షన్, అనుభవం చాలా ఉపయోగపడ్డాయి. ప్రాక్టీస్‌పై నమ్మకం ఉంచనని, తన మానసిక బలం, ఆటపై ఉన్న ఇష్టం, డెడికేషన్‌పై నమ్మకం ఉంచుతానని' కోహ్లీ స్పష్టం చేశాడు. తాను కేవలం వన్డేలు మాత్రమే ఆడాలని భావిస్తున్నట్లు కోహ్లీ స్వయంగా ప్రకటించాడు. అంటే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఒక్క ఫార్మాట్లోనే కొనసాగుతున్నట్లు ఇండైరెక్టుగా కోహ్లీ చెప్పకనే చెప్పేశాడు. దాంతో వన్డే వరల్డ్ కప్ వరకు కోహ్లీ ఆడతాడా అనే ఊహాగానాలకు చెక్ పెట్టాడు.కోహ్లీ ఇదే ఫిట్ నెస్ మెయింటైన్ చేస్తే ఈజీగా మరో మూడేళ్లు క్రికెట్ ఆటగలడు. అందులోనూ కేవలం ఒకే ఫార్మాట్లో ఆడుతున్నందున అంతగా ఒత్తిడి, అలసట సైతం అనిపించవు. మధ్యలో ఏడాదికి రెండు నెలలపాటు ఐపీఎల్ సీజన్ తో బిజీగా ఉంటాడు.



# ముచ్చల్‌కు ముందే ప్రేమ వ్యవహారం

క్రికెటర్ స్మృతి మంధానా, బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ వివాహం చివరి నిమిషంలో ఆగిపోవడం తెలిసిందే. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కుతారని పలాష్ తల్లి ఇటీవల మీడియాకు తెలిపారు. కానీ పలాష్ ముచ్చల్ ముందే ప్రేమ వ్యవహారం నడిపించాడని, మంధానాను మోసం చేశాడంటూ లవర్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. వాస్తవానికి పలాష్ ముచ్చల్, స్మృతి మంధానా నవంబర్ 23న వివాహం చేసుకోవాల్సి ఉంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు రెండు, మూడు రోజులు ఘనంగా జరిగాయి. వారి హల్దీ, మెహందీ, సంగీత్ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. కానీ, అకస్మాత్తుగా వారి పెళ్లి వాయిదా పడిందనే వార్తలు వచ్చాయి. స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీని కారణంగా, ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. స్మృతి తండ్రి ఆసుపత్రిలో ఉండటంతో, ఆ సమయంలో తాను పెళ్లి చేసుకోలేనంటూ మంధాన తన వివాహాన్ని వాయిదా వేసుకుందని సన్నిహితులు తెలిపారు. ఆ మరుసటి రోజే పలాష్ అస్వస్థతకు లోనయ్యాడని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పెళ్లి వాయిదా పడిన తర్వాత



పలాష్ ముచ్చల్ తొలిసారి బయట కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ విమానాశ్రయంలో కనిపించాడు. అతను పూర్తి బ్లాక్ ఔట్ ఫిట్ లుక్ లో కనిపించాడు. పలాష్ బ్లాక్ షర్ట్, ప్యాంటు ధరించాడు. చేతిలో పుస్తకం, ఫోన్‌తో కనిపించాడు. పెళ్లి వాయిదా తరువాత తొలిసారి పలాష్ ముచ్చల్ కనిపించడంతో వీడియో చాలా వేగంగా వైరల్ అవుతోంది.స్మృతి మంధాన, పలాష్‌ల పెళ్లి వాయిదా పడిన తర్వాత, పలాష్ క్రికెటర్ స్మృతిని మోసం చేశాడని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పలాష్ ప్రేమించిన అమ్మాయితో చాట్ చేసినట్లు కూడా వైరల్ అయింది. దీనిపై పలాష్, స్మృతి మంధానా గానీ ఇంకా స్పందించలేదు. పలాష్ కజిన్ పలాష్‌కు మద్దతు ఇచ్చింది. పలాష్ తల్లి సైతం వారి పెళ్లి గురించి అప్‌డేట్ ఇచ్చింది. హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ, స్మృతి తండ్రికి ఆరోగ్యం బాగాలేని కారణంగా పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ మొదటగా చెప్పాడని ఆయన పలాష్ తల్లి అమితా తెలిపారు. స్మృతి మంధానకు తండ్రి అంటే చాలా ఇష్టమని, పలాష్ సైతం ఆయనను చాలా గౌరవిస్తాడని చెప్పారు. స్మృతితో ఉన్నట్లుగానే పలాష్‌తోనూ మంధాన తండ్రి ఎక్కువ సన్నిహితంగా ఉంటాడని తెలిపారు. స్మృతి, పలాష్‌ల పెళ్లి ఆగిపోయిందా, లేక వాయిదా వేశారా అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. మంధాన కుటుంబం నుంచి పెళ్లి గురించి ఎలాంటి స్పందన లేదు. కానీ పలాష్ వైపు నుంచి మాత్రం వివాహ వేడుక త్వరలో జరుగుతుందని చెబుతున్నారు.

# రోహిత్, విరాట్ లేకుంటే 2027 ప్రపంచ కప్ గెలవలేం

### మాజీ భారత ఓపెనర్, దిగ్గజ ఆటగాడు క్రిస్ శ్రీకాంత్

భారత క్రికెట్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల అంతర్జాతీయ క్రికెట్ భవిష్యత్తు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌లలో వీరిద్దరూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ విమర్శకుల నోళ్లు మూయిస్తున్నారు. రోహిత్ ఆస్ట్రేలియా సిరీస్‌లో సెంచరీ చేయగా, తాజాగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ సెంచరీ సాధించాడు. ఈ ప్రదర్శనల నేపథ్యం మాజీ భారత ఓపెనర్, దిగ్గజ ఆటగాడు క్రిస్ శ్రీకాంత్ ఒక సంచలన ప్రకటన చేశారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా భారత్ 2027 వన్డే ప్రపంచ కప్‌ను గెలవలేదు అని ఆయన బలంగా చెప్పారు. క్రిస్ శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా మాట్లాడుతూ.. రోహిత్, విరాట్ ప్రస్తుత ఆటతీరుపై ప్రశంసలు కురిపించారు. "విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వేరే లెవల్లో ఆడుతున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు లేకుండా 2027 ప్రపంచ కప్ ప్రణాళికలు ఏవీ విజయవంతం కావు. టీమ్‌లో ఒక చివర రోహిత్, మరో చివర విరాట్ ఉండటం చాలా అవసరం" అని శ్రీకాంత్ అన్నారు. వారిద్దరి స్థానం గురించి ఎవరూ ఎలాంటి ప్రశ్నలు అడగాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సౌతాఫ్రికాతో జరిగిన రాంచీ వన్డేలో వీరిద్దరి భాగస్వామ్యం ప్రత్యర్థి



జట్టుపై చూపిన ప్రభావం గురించి శ్రీకాంత్ వివరించారు. "ఒకవేళ రోహిత్, కోహ్లీ కేవలం 20 ఓవర్ల వరకు క్రీజ్‌లో ఉంటే, ప్రత్యర్థి జట్టు అప్పటికే మ్యాచ్‌లో ఓడిపోయినట్లే. సౌతాఫ్రికా విషయంలో అదే జరిగింది. వారిద్దరి బ్యాటింగ్‌తో ప్రత్యర్థులు మానసికంగా పూర్తిగా దెబ్బతిన్నారు" అని శ్రీకాంత్ విశ్లేషించారు. కేవలం ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నప్పటికీ రోహిత్, విరాట్‌ల నిబద్ధత, ఫిట్‌నెస్ గురించి శ్రీకాంత్ మాట్లాడారు. "వారు చాలా కష్టపడుతున్నారు. కేవలం ఒకే ఫార్మాట్ ఆడుతూ కూడా ఆ స్థాయి మానసిక దృక్పథాన్ని కొనసాగించడం అంత సులభం కాదు. వారి అంకితభావం గొప్పది" అని శ్రీకాంత్ మెచ్చుకున్నారు. క్రిస్ శ్రీకాంత్ అభిప్రాయం ప్రకారం.. రోహిత్, విరాట్ కోహ్లీ వారి ప్రదర్శన, ఫిట్‌నెస్‌తో 2027 ప్రపంచ కప్‌కు తమ స్థానాలను పక్కా చేసుకున్నారు. "మేము వారిద్దరి లేకుండా ప్రపంచ కప్‌ను గెలవలేము" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# చండూరు మున్సిపల్ ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు: అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి

### 10 వార్డులకు గాను 20 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన

### ఓటరు జాబితా, వార్డుల విభజనపై వచ్చిన అభ్యంతరాల పరిష్కారంపై ఆరా...

### అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్

**అక్షరకలం, చండూరు**

రాబోయే చండూరు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సన్నాహక పనుల పర్యవేక్షణ మరియు సమీక్ష నిమిత్తం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అశోక్ రెడ్డి ఆదివారం చండూరు మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎన్నికల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.

**10 వార్డులు - 20 పోలింగ్ కేంద్రాలు:**

మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 10 వార్డులకు గాను, ఓటర్ల సౌకర్యార్థం 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల



ఎంపికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

**128 అభ్యంతరాలపై సమీక్ష:**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు ప్రజల నుండి మొత్తం 128 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించిన అశోక్ రెడ్డి, ఆయా అభ్యంతరాలను ఏ విధంగా పరిష్కరించారనే దానిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అభ్యంతరాలు వ్యక్తం చేసిన వారి వినతులను పరిగణలోకి తీసుకుని, వాటిని నిర్దిష్ట ప్రొఫార్మాలో నమోదు చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.

**అధికారులకు దిశానిర్దేశం:**

రాబోయే రోజుల్లో చేపట్టవలసిన ఎన్నికల కార్యాచరణ లక్ష్యాలను సమర్థవంతంగా, గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు.?ఈ సమీక్షా సమావేశంలో చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, సంబంధిత వార్డు అధికారులు మరియు మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న ఘణపూర్ గ్రామ పంచాయతీకి మహర్దశ...

**కొల్చారం, జనవరి11( అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘణపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ తో మహర్దశ కనిపిస్తుంది. గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు ఉన్న గ్రామపంచాయతీ భవనానికి కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చిన్న ఘణ పూర్ గ్రామపంచాయతీ అని కూడా పేరు కూడా వేయించని దుస్థితి నెలకొంది . నూతనంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన చందాపురం మధుసూదన్ రెడ్డి సహకారంతో ఆయన సొంత నిధులతో సుమారు నాలుగు లక్షల నుండి 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఇంకా గ్రామపంచాయతీలో ఫర్నిచర్ , అలాగే గ్రామ పంచాయతీ ముందు స్టైల్స్ బండలు కూడా వెయ్యడం జరుగుతుందని, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ ముందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని తీసి పంచాయతీ పక్కన నూతనంగా గద్దె కట్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.






గ్రామపంచాయతీని రూపు రేఖలే మారాయి. పంచాయతీ భవనంలో ఇంకా వర్క్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తప్పకుండా ఐదు సంవత్సరాలలో నెరవేరుస్తానని మధుసూదన్ రెడ్డి తెలిపారు. అలాగే చిన్న ఘనాపూర్ గ్రామంలో కోతుల సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సర్పంచ్ ఎవరైనా సరే గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ సర్పంచ్ పట్టించుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలో మంచినీటి సరఫరా, మోరీలు ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉండేలా, గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని చిన్న ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఆదివారం ఆయన తెలిపారు.

# ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





**అక్షరకలం జనవరి 11 మేడ్చల్ మల్కాజిగిరి**

కాప్రా హెచ్ బి కాలనీలోని ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్గనైజర్లు దేవేందర్ విక్రాంత్ విశాల్ సంక్రాంతి ముగ్గుల పోటీలు 2026 ఫస్ట్ ఫేస్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు. మన సాంప్రదాయాలు భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో మగువల కలలను ప్రోత్సహించి బహుమతులు అందించి వారిని ఉత్సాహపరిచి మరిన్ని పోటీలకు ప్రోత్సహించే విధంగా తోడ్పడుతుందని ఆయన అన్నారు. మహిళలు ఎంతో చక్కగా ముందుకు వచ్చి మన సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని పోటాపోటీన అందమైన సాంప్రదాయ ముగ్గులను వారు ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శశికళ, జర్నలిస్టు మమత, బిజెపి వైస్ ప్రెసిడెంట్ పద్మ పాల్గొన్నారు నిష్పక్షపాతంగా మహిళా మనుల ముగ్గులను పరిశీలించి సాంప్రదాయమైన ముగ్గులకు ప్రాధాన్యతనిస్తూ విజేతలను నిర్ణయించారు. మొదటి విజేతగా శృతి రెండవ విజేతగా భవాని మూడవ విజేతగా మహేశ్వరి ఈ ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

--- అందజేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆత్మకూర్ (ఎం) అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం మోరిపిరాల గ్రామానికి చెందిన శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధి తో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పందించారు. బీర్ల అయిలయ్య ప్రేరణతో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనుకు డయాలిసిస్ చికిత్స కోసం రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయం వల్ల బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని, అలాగే రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి తెలిపి శ్రీనుకు మరో అదనంగా రూ.1,00,000 ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బీర్ల అయిలయ్య మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఇలాంటి సహాయాలు అందించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు.

# యాదగిరిగుట్ట పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట అక్షర కలం**

యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలకు సంబంధించిన సుమారు 200 మంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు 100 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ వంటి పథకాల ద్వారా



ఆర్థికంగా బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వ పథకాలు పేద, కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా అందుతున్న ఆర్థిక సాయం వల్ల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వేధింపులు తగ్గుతున్నాయని గుర్తుచేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు స్వీకరించే యువతులకు ఇది పెళ్లిళ్ల ఖర్చులు, కుటుంబ పరిరక్షణకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో వివిధ పార్టీల నుండి గెలుపొందిన పద్మశాలి ప్రజా ప్రతినిధులకు సన్మానం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వివిధ పార్టీల నుండి గెలుపొందిన పద్మశాలి ప్రజా ప్రతినిధులను కమర్తపు మురళి (తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం . గూడూరు ఉపేందర్ కాకరవాయి సర్పంచ్ , పిల్లలమర్రి నాగేశ్వరరావు ముష్టికుంట సర్పంచ్ , ఏనుగు రమేష్ వల్లబి ఉపసర్పంచ్ , గుడిపూడి రణధీర్ పినపాక ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లు బండారి నాగేశ్వరరావు కామంచికల్ , పొన్నం సుప్రియ చిమ్మపూడి , మేక నవీన్ వేపకుంట్ల , కొంగరి వీరాంజనేయులు కాకరవాయి , గుండా ఆంజనేయులు కాకరవాయి , సామల శ్రీదేవి మేడిపల్లి , చిక్కు భద్రకాళి నేలకొండపల్లి , మోత్కూరు లక్ష్మయ్య ఆరంపల , పిల్లలమర్రి భవాని మాదాపురం , మొరం రామకృష్ణ చిరుమర్రి , సామల కోటేశ్వరరావు నేలకొండపల్లి , కోరట్ల వెంకటేశ్వర్లు పాతర్లపాడు , వి వెంకటనారాయణ రేపల్లెవాడ , ఉదారపు లక్ష్మీ రవి జన్నారం , ఉదారపు మాధవి శ్రీపతి పినపాక , పిల్లలమర్రి సీతామహాలక్ష్మి ముష్టికుంట , పొన్నెకల్లు కుసుమ హనుమంతరావు అందరినీ ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి రావాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు అధ్యక్షత వహించారు . బొమ్మ రాజేశ్వరరావు (అఖిల భారత పద్మశాలి సంగం కార్యదర్శి ) , అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లల మర్రి కొండలరావు , యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ , పార్ పల్లి సత్యనారాయణ , పంతంగి అశోక్ , గుర్రం కవి , పెంటి వెంకటేశ్వర్లు , తోకల నవీన్ , మసనం శివ , బాలిని శీను , వేణు , దునపర్తి శీను , జివిఆర్ , కమర్థపు నాగేశ్వరావు , గురు , లింగం , వరప్రసాద్ , మోర్రం శ్రీను , చిలుకోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# నేడు 'నూరేళ్ల అరుణ కేతనం' ఆవిష్కరణ

**–హాజరుకానున్న సుద్దాల అశోక్ తేజ, కూనంనేని**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : నూరేళ్ల అరుణ కేతనం కవితా సంకలనాన్ని సోమవారం ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ –ఆవిష్కరించనున్నారు. ఖమ్మం డిపిఆర్సి భవనంలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, నవచేతన విజ్ఞాన సమితి సభ్యులు బాగం హేమంతరావు, అభ్యుదయ రచయితల సంఘం బాధ్యులు పల్లేరు వీరస్వామి, రాపోలు సుదర్శన్, కెవిఎల్ లతో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన సాధనాల వెంకటస్వామినాయుడు, మువ్వా శ్రీనివాసరావు, లెనిన్ శ్రీనివాస్, రౌతురవి, కొంపెల్లి రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రవి మారుత్, సీతారాం, ప్రసేన్, ఐవి రమణారావు లతో పాటు నూరేళ్ల అరుణ కేతనం కమిటీ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, శింగు –నర్సింహారావు తదితరులు హాజరుకానున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ కవితా –సంకలనాన్ని రూపొందించారు. ఖమ్మం జిల్లాకు చెందిన అనేక మంది కవులు రచించిన కవితలను ఈ సంకలనంలో పొందుపరిచారు.

# 100 సంవత్సరాల కుటుంబ ఆత్మీయ సమ్మేళనం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం చెరుకూరి మామిడి తోట లొ బంధుమిత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది . సుమారు 100 సంవత్సరాల చరిత్ర గల డోర్నకల్ కజిన్స్ అనే కుటుంబ సభ్యులు ఒకరినొకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు . ఎన్నో మధురస్మృతులను స్మరించుకుని ఇలా కలుసుకోవటం చాలా సంతోషం గా ఉంది అని నిర్వాహకులు గొట్టం శ్రీనివాస్ , గడీల నరేష్ , గడీల నరసింహారావు , సుధా శ్రీనివాస్ లు తెలుపటం జరిగింది . ఇలాగే ప్రతీ సంవత్సరశీ అందరూ ఒకచోట కలుసు కునేలా ప్రణాళిక చేసుకుంటామని ఇపుడున్న బిజీ లైఫ్ లొ ఇలా కుటుంబ విలువలు కాపాడుకుని ఒకరికొకరు ఆప్యాయతను మరియు సంప్రదాయాన్ని అందరూ పాటించాలని కోరుకోవటం జరిగింది .

## ఈ నెల 19న కొత్తగూడెంలో జరిగే కార్మిక కర్షక ప్రదర్శన జయప్రదం చేయండి.----- సీఐటీయూ.

**అక్షర కలం / ఇల్లందు.**

బీజేపీ మోడీ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,రైతు వ్యతిరేక విత్తన చట్టం,నూతన విద్యుత్ చట్టం రద్దు చేయాలని,వున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని మార్చి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కొత్తగా తెచ్చిన వీ బీ జీ రాంజీ పథకం రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక21వ వార్డు, స్టాలిన్ నగర్,22వ వార్డు వినోబా భావే కాలని లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐ టీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వీబీజీ రాంజీ పేరుతో తెస్తున్న పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో



సీఐటీయూ జిల్లా నాయకురాలు కల్లేపల్లి మరియు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.అనంతరం సిఐటీయూ21,22 వార్డుల కమిటీలను వేశారు. 21వార్డు కన్వీనర్ గా చెంచల వెంకన్న, 22వార్డు కు కోలపురి వేణు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలేటి సంధ్య, కడారీ వెంకటమ్మ, యాకమ్మ, దాసరి దేవేంద్ర,వంగాల మాధవి, కొర్లపాటి దాసు, రేణుక, భరత్, రాయి కిరణ్,సంపూర్ణ,శాంత,సువర్ణ, రమణ,మానస అంగన్వాడీ, ఆశా ,మధ్యాహ్న భోజన,మున్సిపాలిటీ, హాస్పటల్ , ఆటో, ఫుట్పాత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ ముఠా అరెస్ట్- దోపిడీ మొత్తం రూ. 547.00 కోట్లు....

**పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ ముఠా సైబర్ దోపిడీ మొత్తం రూ. 547.00 కోట్లు.**

**అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్ల ద్వారా మోసం.**

**తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు..**

**24 మందిపై కేసు నమోదు, కేసులో మొత్తం 18 మంది అరెస్టు.**

**క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న దర్యాప్తు... ఎవరిని ఉపేక్షించేది లేదు.**

**సైబర్ నేరగాళ్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి.**

**వియం బంజర పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్.**

**అక్షర కలం/ సత్తుపల్లి**

సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా దోపిడీ చేసిన నగదు మొత్తం రూ. 547.00 కోట్లుగా ఖమ్మం జిల్లా పోలీసులు తేల్చారు. ఈ ముఠా సైబర్ దోపిడీకి సహకరించిన మొత్తం 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పెనుబల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.సీపీ సునీల్ దత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పేరుతో వలవిసిరి ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా రూ. 547.00 కోట్ల భారీ మొత్తాన్ని కొల్లగొట్టారని గుర్తించామన్నారు.కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ ల కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పోలీసులు పరిశీలించగా దిగ్భ్రాంతి కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. పోట్రు మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ. 114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియకు చెందిన రెండు బ్యాంకు ఖాతాల్లో రూ. 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది అయినటువంటి మేడా సతీష్ ఖాతాలో రూ. 135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహా కిరాణం అండ్ డెయిరీ ఖ్హాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు.సత్తుపల్లి పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులను ఉద్యోగాల కల్పన పేరుతో పిలిపించుకుని, వారికి ఉద్యోగం ఇచ్చి, వారితో ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాను తెరిపించి, ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ ను తీసుకుని నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారు.ఈ నేరస్తులు అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా దేశంలోని పౌరులకు పెట్టుబడి, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్లో పెట్టుబడులు మరియు క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసగించి, ఎవరైనా బాధితుడు వారి మాటలకు ఆకర్షించబడితే అతనిని వారి టెలిగ్రామ్ గ్రూపులలో సభ్యునిగా చేర్చి, తర్వాత వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లో నుండి డబ్బులను ఖాళీ చేయడం జరుగుతుంది. వీరు మొదట సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపు సొత్తును, వీరి ఏజెంట్ల ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్లోకి బదిలాయించేవారు. తర్వాత ఇట్టి సొమ్మును కొన్ని కరెంట్ ఎకౌంట్లోకి మార్చి, చివరగా తమ పర్సనల్ ఎకౌంట్లోకి అట్టి డబ్బులు చేర్చి, యుఎస్ డాలర్ మరియు క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్టుగా తేలినది. ఇట్టి కేసు విచారణలో భాగంగా మొదట పోట్రు ప్రవీణ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగినది. అలాగే నిందితుల బ్యాంక్ అకౌంట్లో సహాయంతో వారికి ఎకౌంట్లు ఇచ్చి సహకరించిన పలువురు వ్యక్తులను మరియు అకౌంట్స్ ను గుర్తించడం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులెవరిని ఉపేక్షించేది లేదని చట్టపకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరగాళ్ళ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అత్యాశకుపోయి కేసుల్లో ఇరుకోవద్దని సూచించారు.. ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించినందుకుగాను సదాశివపాలెం, సీతారాంపురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు. అదేవిధంగా లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గోళ్లమూడి నాగముఖేష్, కంచెపోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపిచంద్, కందుకూరి జగదీష్, కరీంగనర్ కు చెందిన తాటికొండ రాజులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోట్రు ప్రవీణ్ ను ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీపీ సునీల్ దత్ వివరించారు.






అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ముత్తిరెడ్డిగూడెం స్కూల్లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ బొడుగే బాలరాజ్



మోటకొండూర్ అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్ బొడిగే బాలరాజ్ ఆధ్వర్యంలో మోటకొండూర్, ఆత్మకూర్ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, చాడ సర్పంచ్ ఆకుల శ్రీను, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, గ్రామ పెద్దలు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ పోలీస్ స్టేషన్ వారి విజ్ఞప్తి:

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,11)

"మరికల్ మండల ప్రజలకు ముఖ్య గమనిక! రాబోవు పండుగలను పురస్కరించుకుని, సెలవులలో ఊరెళ్లే వారు దొంగతనాల బారిన పడకుండా మరికల్ పోలీసులు జారీ చేస్తున్న అత్యవసర సూచనలు."

మీ ఆస్తుల భద్రత కోసం:

మీ ఇంట్లో ఉన్న నగదు మరియు బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచరాదు. వాటిని వెంటనే బ్యాంకు లాకర్లలో గానీ లేదా మీ నమ్మదగిన వ్యక్తుల వద్ద గానీ భద్రపరుచుకోండి. మీరు ఇంటికి తాళం వేసినప్పుడు, ఆ తాళం బయట వ్యక్తులకు కనిపించకుండా డోర్ కర్టెన్‌తో జాగ్రత్తగా కవర్ చేయండి. రాత్రి వేళల్లో ఇంటి ముందు మరియు లోపల లైట్లను పూర్తిగా బంద్ చేయకండి. వెలుతురు ఉండేలా చూసుకోండి. సోషల్ మీడియాలో జాగ్రత్త:

మీరు ఊరు వెళ్తున్నట్లుగానీ, ప్రయాణానికి సంబంధించిన ఫోటోలు, లోకేషన్ వివరాలను సోషల్ మీడియాలో (ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్,) ఎట్టి పరిస్థితుల్లోనూ పోస్ట్ చేయకండి. మీ వ్యక్తిగత సమాచారం దొంగలకు దారి చూపే అవకాశం ఉంది.

సాంకేతిక జాగ్రత్తలు:

ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సిసి కెమెరాలు (సీసీటీవీ), మోషన్ కెమెరాలు మరియు అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలి.. పేరుకుపోకుండా చూసుకోవాలి. అవి పేరుకుపోతే మీరు ఇంట్లో లేరనే విషయం దొంగలకు సులభంగా అర్థమవుతుంది. పోలీసులకు సమాచారం అందించండి: మీరు ఊరు వెళ్లే ముందు తప్పనిసరిగా మీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలపాలి. తద్వారా మీ ప్రాంతంలో గస్తీని పెంచడం జరుగుతుంది. అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన నంబర్లు:

– సర్కిల్ ఇన్స్పెక్టర్: 87126 70385 – సబ్ ఇన్స్పెక్టర్: 87126 70408

మరికల్ పోలీస్ స్టేషన్. "మీ భద్రతే మా బాధ్యత – జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి.

## నర్సాపురం గ్రామంలో బీర్ల అయిలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ



వలిగొండ అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన సంవత్సరం క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావటి లింగస్వామి యాదవ్, ఏనుగుల ఉప్పలయ్య, కల్లూరి రమేష్, వలమాల శ్రీను, ఎండి. జాకీర్, ఓర్సు ముత్యాలు, ఏనుగుల రమేష్, కావటి నరేష్, మధు, మహేష్, దేవనర్స్, సైదులు, శేఖర్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల సిద్దాపురం పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత సర్పంచ్

ఆత్మకూరు ( ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ( ఎం) మండల పరిధిలోని పల్లెర్ల. సిద్దాపురం గ్రామాలకు చెందిన పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి ప్రజా పాలన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గండు రాణి, మంటిపెల్లి ఐలమ్మ, కొమిరి పెంటమ్మ కి పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి బందెల వీరస్వామి, సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తువుల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ గృహ ప్రవేశ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ శ్రీమతి మట్టా రాగమయ దయానంద్.**

**ఇందిరమ్మ గృహాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

అక్షర కలం/ సత్తుపల్లి









సత్తుపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశాల్లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణంలోని 8 వ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీ శీలం వెంకట నారాయణ, వరలక్ష్మీ, 13 వ వార్డు జవహర్ నగర్ కాలనీలో వంగల పుల్లయ్య, కృష్ణకుమారి ల నూతన ఇందిరమ్మ గృహాలకు ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను నెరవేచెందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమాల్లో ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు సంబరాలు జరుపుకుంటున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయాన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తుపల్లి లోని 23 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, సత్తుపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో ముందుంచుతామని, రానున్న సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. ఈ కాసర్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యక్రతలు, మహిళా యూత్ సభ్యులు, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కాలనీలో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-విజేతలకు బహుమతులు, చీరలు అందజేసిన కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



కుత్బుల్లాపూర్/ అక్షరకలం




సూరారం 129 డివిజన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం కాలనీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు. కాలనీ మహిళలు పోటీలు పడుతూ అందమైన రంగవల్లులతో వేసిన సంక్రాంతి ముగ్గులు పలువురు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాల్లో బహుమతులను కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా పొదుపు సంఘాల మహిళలకు, మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల సంస్కృతిని చాటి చెప్పే పండుగలలో సంక్రాంతి ప్రధానమైనదని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఈ సంక్రాంతి ఉత్సవాలను జరుపుకోవాలని కోరుతూ కాలనీ వాసులకు శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సదానందం, నరసింహ, ఎస్. జీవన్ రెడ్డి, సమ్మిరెడ్డి, కృష్ణమాచారి, పెంటాచారి, లక్ష్మణ చారి, జిలాని, కిరణ్, మురళి, శ్యామ్, చంటి, గని, లత, రజిత కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నికార్సైన మార్క్సిస్టు "రేమల్ల బిక్షం"

అక్షర కలం/ కారేపల్లి:


కారేపల్లి, జీవితాంతం కమ్యూనిస్టుగా,కూలి,భూమి కోసం వర్గ పోరాటాలు నిర్వహించిన నికారుశైన మార్క్సిస్టు రేమల్ల బిక్షం అని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య కొనియాడారు. సిపిఎం సీనియర్ నాయకులు, రేమల్ల బిక్షం ఆదివారం స్వగ్రామం తవిసి బోడు లో మరణించారు. రేమల్ల బిక్షం మృతి సందర్భంగా సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన సంతాప జరగగా వారు మాట్లాడుతూ రేలకాయలపల్లి ప్రాంతంలో పేదలకు పోడుభూమి మరియు నివాసాలు ఏర్పాటుచుకొనుటకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడడంలో ఎర్రజెండా చేతబట్టి ఏలూరు లక్ష్మీనారాయణ,కేఎల్ నరసింహారావు,శీలం రాజయ్య ల సరసన ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత రేమల బిక్షానిదని తెలిపారు. మండలంలో సిపిఎం సీనియర్ నాయకుడుగా గుర్తింపు పొందిన రేమండ్ల బిక్షం మరణించడం సిపిఎం కి తీరని లోటని పేర్కొన్నారు. కమ్యూనిస్టుగా ఆయన ఒక్కడే కాకుండా ఆయన కుటుంబం, బంధుమిత్రులు మొత్తాన్ని సిపిఎం లో నిలపడంలో రేమల్ల బిక్షం పాత్ర అమోఘమని కొనియాడారు. 90 సంవత్సరాల నిండు వయసులో కమ్యూనిస్టుగా మరణించడం జీవితం ధన్యమని తెలిపారు. నేడు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షం గారికి ఇచ్చే నిజమైన ఇవ్వాలి అని తెలిపారు. ఈ సంతాప సభలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దెల నాగయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, యనమనగండ్ల రవిబాబు, పార్టీ శాఖ కార్యదర్శి రేమల్ల వీరస్వామి, రేమల్లె జయపాల్, రేమల్ల బాబు, నునావత్ వెంకన్న, దొంతసర్వర లాలయ్య, చింతాల రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మతం పేరుతో వైషమ్యాలు సృష్టించే వారిని సమాజం దూరం పెట్టాలి: మధుయాష్కి గౌడ్ :

హైదరాబాద్: జనవరి 11, ( అక్షర కలం న్యూస్):

మతం పేరుతో రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారు హిందువులైనా, ముస్లింలైనా సమాజం నుంచి దూరం పెట్టాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసపురం కాలనీలో ఏర్పాటు చేసిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మధుయాష్కి గౌడ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన హయత్ నగర్ లో హిందూ ముస్లింలు అంతా కలిసి మెలిసి ఉండేవాళ్ళమని పేర్కొన్నారు. అన్న, తమ్ముడు, మామ అనే వరుసలతో పిలుచుకుని ఆప్యాయంగా మెలిగే వారమన్నారు. కానీ కొన్నిచోట్ల కొంతమంది స్వార్థ బుద్ధితో మతం పేరుతో రెచ్చగొట్టేలా అల్లర్లు సృష్టిస్తుంటారని, అలాంటి వారిని బహిష్కరించాలని పేర్కొన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు బోధన్ లో ఇలాగే అల్లర్లు సృష్టించి కర్ఫ్యూ వాతావరణం ఏర్పడగా.. పోలీసులు వారించినప్పటికీ తాను స్వయంగా వెళ్లి హిందూ– ముస్లింలు అందరితో మాట్లాడి గొడవలను నిలువరించి కలిసిమెలిసి జీవించేలా కృషి చేసినట్లు వివరించారు. వనస్థలిపురంలో మైనారిటీ సోదరుల



సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరంలో అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక నిధులు మంజూరు అవుతూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ శ్రీనివాసపురం కాలనీలో మసీదు నిర్మాణం సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఏర్పడగా, మధుయాష్కీ గారిని సంప్రదించగానే వారు అధికారులకు ఫోన్ చేసి సమస్య తీర్చారని పేర్కొన్నారు. డివిజన్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఏ సమస్య లేకుండా జిహెచ్ఎంసి నుంచి నిధులు తీసుకువచ్చి పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. పలువురు మైనారిటీ పెద్దలు మాట్లాడుతూ.. మసీదు నిర్మాణ సమయంలో ఇబ్బందులు తొలిగేలా మధుయాష్కి గారు చేసిన సహాయం మరువలేమన్నారు. మైనారిటీలకు సమావేశాలను, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకునేందుకు ఒక కమ్యూనిటీ హాల్, బక్రీద్ వేడుకల కోసం ఈద్గా నిర్మించేలా చూడాలని కోరారు. ఆయా విషయాలపై సానుకూలంగా స్పందించిన మధుయాష్కి గారు, వెంకటేశ్వర రెడ్డి గారు .. వాటి నిర్మాణానికి తగిన కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు బుడ్డా సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, మైనారిటీ నాయకులు మక్స్ ద్, యూసుఫ్, సలీం ఆసిఫ్, అబ్బాస్, సయ్యద్ రిజ్వాన్, కలీం, అక్బర్, నాయకులు శ్రీనాథ్, భాను, గణేష్ రెడ్డి, విద్యారెడ్డి, శాలిని, పలు కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు హరిందర్ రెడ్డి, నరసింహారెడ్డి, ముకుంద రెడ్డి, రామ్ రెడ్డి, గంగి రెడ్డి,కృష్ణ, భూపతిరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసింది లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15

పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు


: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ొా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ చేతుల మీదుగా ఇంద్రాల జయప్రకాష్, తల మనోజ్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్, భాస్కర్ రెడ్డి, నాగుల సందీప్ యాదవ్, ఇంద్రాల నరసింహ, ముక్తాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడ్డె ఓబన్న సేవలు చిరస్మరణీయం - అదనపు కలెక్టర్ భాస్కరరావు



**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

సామాజిక న్యాయం, ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన వీర యోధుడు ఒడ్డె ఓబన్న సేవలు చిరస్మరణీయమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్. భాస్కర్ రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.మొదట ఒడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి సాహితీ, జిల్లా అధికారులు, బి.సి కుల సంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుల అనాథల ఆపన్న హస్తం ఆటో మహమ్మద్ ముజాహిద్ కు ప్రభుత్వం చేయూతనివ్వాలి. -పట్టణ ప్రజల వేడుకోలు.

**అక్షర కలం / ఇల్లందు.**



ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీలో నివాసముంటున్న సేవా తత్పరుడు నిరుపేద దివ్యాంగుడు,దివ్యాంగుల, అనాథల ఆపన్న హస్తంగా అండగా వుంటూ చేతనైన సేవ చేస్తున్న ఆటో మొహమ్మద్ ముజాహిద్ కు ప్రభుత్వం చేయుత నివ్వాలని పట్టణ, మండల విద్యావంతులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 1997లో పెళ్లయిన ముజాహిద్ కు కొడుకు కూతురు భార్య ఉన్నారు. ఆటో నడుపుకుంటూ జీవన సాగిస్తున్న దివ్యాంగుడు మొహమ్మద్ ముజాహిద్ దివ్యాంగులకు ట్రై సైకిల్లు ఇప్పిస్తూ వికలాంగులకు గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు తన ఆటో ద్వారా పట్టణ ప్రజలకు ఉచిత ఆటో ప్రయాణాన్ని ఏర్పాటు చేశాడు. రెండు సంవత్సరము కిందట మౌత్ క్యాన్సర్ రావడంతో అప్పుల పాలై సూసైడ్ అటెంప్ట్ చేసుకున్నాడు. ఆ పరిస్థితిలో ఖమ్మం ఆస్పత్రిలో మూడు రోజులపాటు కోమాలో ఉన్న ముజాహిద్ను దగ్గర అడుక్కునేవారు, వికలాంగులు,దీనులు వచ్చి ప్రార్థన చేసుకుంటూ ఉపాసంతో ఉన్నారని చికిత్స చేసిన సదరు డాక్టర్ రికార్డు చేసిన విజువల్స్ తో తెలపడంతో ఆనాటి నుండి నేటి వరకు తన ఆటో నడపగా వచ్చిన ఆదాయంలో 50 శాతం అనాథలకు ఆవుటివారికి పిచ్చి వాళ్లకు, రోగగ్రస్తులకు నడవలేని వారికి, వీధుల్లో ఉన్నవారికి కటింగ్ స్నానం చేయించి కొత్త బట్టలు వేసి టిఫిన్, భోజనం పెట్టి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం, వికలాంగులను కొత్తగూడెం తీసుకెళ్లి జిల్లా కలెక్టర్కు తెలపడం తద్వారా వికలాంగులకు ట్రై సైకిల్లు ఇప్పించడం చేస్తున్న నిరుపేద వికలాంగుడు ఆటో ముజాహిద్ సేవలతొ అనితర సాధ్యం చేస్తున్న ఇతన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విద్యావంతులు మేధావులు కోరుతున్నారు. వికలాంగులకు, అనాథలకు, పిచ్చి వాళ్లకు నడవలేని స్థితిలో రోడ్డు మీద దేక్కుంటూ ఒక దగ్గర ఉన్న వాళ్లకు సేవ చేయడమే కాకుండా రోడ్డు మీద గుంతలు ఏర్పడినప్పుడు తన ఆటోలో మట్టిని తీసుకొచ్చి గుంతలను పూరించడం చేస్తున్నాడు. రోడ్డుమీద పిచ్చివాళ్లుగా, బిక్షాటన చేస్తున్న అనాథలను దిక్కులేని వికలాంగులను, మతిస్థిమితం తప్పిన వాళ్లకు ప్రభుత్వం ఆశ్రమాన్ని ఏర్పరిచి ముజాహిద్ లాంటి నిరుపేద కు బాధ్యతను అప్పచెపితే తన కుటుంబం బతకడమే కాకుండా నియోజకవర్గం లోని ఎలాంటి ఆధారం లేని దివ్యాంగులు, పిచ్చివాళ్లు మతిస్థిమితం లేని వాళ్ళు కాళ్లకు పురుగులు పట్టి నడవలేని వాళ్ళకు అండ దొరుకుతుందని ఈ అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియపరచి ఒక అనాథాశ్రమాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్వతంత్ర సమరయోధుడు..వద్దే ఓబన్న జయంతి

**అక్షర కలం/భద్రాచలం**

ఆదివారం రోజు నభద్రాచలం పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా ఏర్పాటు చేసినటువంటి వద్దే ఓబన్న విగ్రహం దగ్గర వద్దే ఓబన్న రెండు వందల పొందొమ్మిదొవ జయంతి ఉత్సవం నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం చాలా ఘనంగానూ చాలా ఉత్సాహంగా ప్రముఖులు అందరూ హాజరై నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు నాగేశ్వరరావు, అధ్యక్షత వహించగా భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, బీసీ ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు,మరియు వార్డ్ నెంబర్లు ఇలమల అశోక్,తుర్రం మహేష్, భద్రాచలం వడ్డెర సంఘం నాయకులు బండారు రమణయ్య, బత్తుల తిరుపతయ్య, భక్తుల నరసింహులు,బత్తుల ఎరుకలయ్య, చల్లా రమణయ్య,గుంజి చెన్నకేశవులు, దండి రామకృష్ణ, బండారు వెంకటరావు, బత్తుల రామారావు, చంద్రగిరి శీను, ఉప్పు రాజు, తదితరులు పాల్గొన్నారు



# సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లికలు





## స్థానిక సమస్యలు సిపిఐ ఎం తోనే పరిష్కారం

## సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,ఐద్వా ఖమ్మం డివిజన్ కార్యదర్శి పత్తి పాక నాగ సులోచన.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రంగవల్లికలు తెలుగు ప్రజల సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక లని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,ఐద్వా ఖమ్మం డివిజన్ కార్యదర్శి పత్తి పాక నాగ సులోచన. తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక 17 వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్లో డివిజన్ సిపిఐ(ఎం) , డివై ఎఫ్ ఐ,ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమం బహుమతి ప్రధానోత్సవ సభలో వారు అతిథులు గా పాల్గొని మాట్లాడారు. మహిళా సమస్యలతో పాటు యువత,ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడేది సీపీయం,ఆపార్టీ అనుబంధ ఐద్వా,డి వై ఎఫ్ ఐ సంఘాలు మాత్రమే నన్నారు.వారు సమస్యల పరిష్కారంలో పోరాటాలే కాకుండా మహిళల్లో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం నిర్వహిస్తారని,దీనిలో భాగంగా నగరంలో ఒక్కరోజే 14 సెంటర్లో నిర్వహించినట్లు తెలిపారు.దీనిలో భాగంగా సిపిఐ ఎం సీనియర్ నాయకులు యర్రాశ్రీ కాంత్ తనయుడు,పార్టీ త్రీ టౌన్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా రంజిత్ సహకారంతో 17వ డివిజన్ లో నిర్వహించడం అభినందనీయం అన్నారు. నగరంలోని స్థానిక సమస్యలు సీపీఐ (ఎం)తోనే పరిష్కారమవుతాయని రానున్న ఎన్నికలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆపార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,ఐద్వా ఖమ్మం డివిజన్ కార్యదర్శి పత్తి పాక నాగ సులోచన పిలుపు నిచ్చారు.అనంతరం వారుపోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న 250 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.త్రీ టౌన్ ఐద్వా కార్యదర్శి బి.సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యక్రమ జడ్జీలు చెరుకూరి రాజీ, మాదినేని లక్ష్మీ, లతో పాటు సిపిఐ ఎం,ఐద్వా నాయకులు బండారు యాకయ్యా, ప్రకాశ్ రావు,వీరయ్య,జి.పున్నయ్య, బడే మియా, యర్రా మల్లిఖార్జున్, పి మోహన్ రావు,జి. భూలక్ష్మి,బండారు మంగమ్మ,రమణ, వుమా,తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రగ్గులు. దుస్తులు.పంపిణీ



**అక్షర కలం/భద్రాచలం**

చర్ల మండలంలోని మాలుమూల ఆదివాసి గ్రామాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో రగ్గులు టార్పాలిన్ దుస్తులు ఆదివారం పంపిణీ చేయడం జరిగింది మారుమూల గిరిజన ప్రాంత సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ద్వారా రగులు, తార్పాలిన్లు డ్రస్సులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన చెన్నాపురం, ఎర్రంపాడు, గోరుకొండ, రాళ్లగడ్డ,లలో రెండు వందల యాభై కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల విలువగల రగ్గులు టార్పాలిన్,డ్రస్సులు, మొదలైన దుస్తులను పంపిణీ చేసినట్లు డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు జిల్లా కోఆర్డినేటర్ తెలిపారు ఈ కార్యక్రమం కు జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్, భద్రాచలం ఏ ఎస్ పి. విశ్రాంతి కుమార్ సింగ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఏ శ్రీరాములు, మరియు అభయ ఫౌండేషన్ వారు సమకూర్చారని వారికి ఎస్ఎల్. కాంతారావు, ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎల్. కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి,డాక్టర్ వేముల. కామేశ్వరరావు, చర్ల సీఐ. రాజా వర్మ,ఎస్ఐ. నర్సిరెడ్డి, సర్పంచి మడకం. నందా, ముసికి. సోమయ్య, ఎట్టి చిన్న మూసికి. రాజయ్య, వి. వెంక టేశ్వ రరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు: మక్తల్ సీఐ రామ్ లాల్

**సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి**

**(అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 11)**

మక్తల్ సర్కిల్ పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు మక్తల్ ఉట్కూరు మాగనూరు కృష్ణ సర్కిల్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి--పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో గానీ లేదా డయల్--100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.



# నూతన కార్యవర్గంప్రమాణస్వీకారం

**చల్లగుళ్ళ.నాగేశ్వరరావు,కార్యదర్శి భూక్యా. రంజిత్ నాయక్**

**అక్షర కలం/భద్రాచలం**

సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ఏర్పాటైంది. పట్టణంలోని కమ్మసేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులకు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలంశ్రీరామనూతనకార్యవర్గంలోఅధ్యక్షుడిగాచల్లగుళ్ళ.నాగేశ్వరరావుకార్యదర్శిగా భూక్యా. రంజిత్ నాయక్,ట్రెజరర్ గా గుశీట్టముక్కల. భరత్ కుమార్,ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసిసేవాకార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.ఈ






కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాడిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల ,జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్, సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు అడుసుమిల్లిజగదీశ్,రామలింగేశ్వరరావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్స రెడ్డి, తిప్పన సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, పరిమి సోమేశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ అండ**

కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు, తుంటి విరిగిన సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ పెద్దల సమక్షంలో అందజేశారు. అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో క్లబ్ సభ్యులు జిందా, సిపారస్సు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు.జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్గా నిలిపేందుకు కృషి:ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్, ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామను జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్గా తీర్చిదిద్దుతామని వారుధీమా వ్యక్తం చేశారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,11)



మక్తల్ పట్టణ కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఎస్సై రేవతి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని 16 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించి సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రేవతి మాట్లాడుతూ, వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల అవి దొంగతనాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉండటమే కాకుండా, ఇతర నేరాలకు ఉపయోగించే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది రోడ్డు భద్రతకూ, ప్రజా భద్రతకూ ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణంగా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# మేడారం జాతర అభివృద్ధి పనుల పర్యవేక్షణ.

## మేడారం జాతర పర్యటనలో మానవత్వానికి నిదర్శనం.

### తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.



తాడ్వాయి : అక్షర కలం

మేడారం జాతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జాతరలో పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక సూచనలు, తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక మిస్సింగ్ క్యాంపులు ఏర్పాటు. ఆదివారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న పనులను మరియు హరిత హెూటల్ క్రాస్ వద్ద జరుగుతున్న సర్కిల్ సుందరీకరణ పనులను అలాగే ఊరట్టం క్రాస్ వద్ద సుందరీకరణ పనులను, జంపన్న వాగు వద్ద దుస్తులు మార్చుకునే గదులు, స్నాన ఘట్టాల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో మంత్రి సీతక్క పరిశీలించారు. మేడారం జాతర పర్యటనలో భాగంగా జంపన్న వాగు వద్ద జాతర పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో మంత్రి సీతక్క మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఉన్నట్లు గమనించిన మంత్రి సీతక్క, వెంటనే ఆ చిన్నారిని చేతుల్లోకి తీసుకుని ఆమె తల్లిదండ్రులను గుర్తించేందుకు అధికారులను కోరారు. మంత్రి ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు తక్షణమే చిన్నారి తల్లిదండ్రులను గుర్తించారు. అనంతరం ఆ చిన్నారిని మంత్రి సీతక్క స్వయంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటన అక్కడున్న భక్తులను ఎంతగానో కదిలించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మేడారం జాతరలో చిన్నపిల్లలు, వృద్ధులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. వారిని ఎక్కడా ఒంటరిగా వదిలివేయకూడదని, ఎవరైనా తప్పిపోయినట్లయితే వెంటనే సమీపంలో ఉన్న యూనిఫాం ధరించిన పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మేడారం జాతరలో తప్పిపోయిన వారి కోసం ప్రత్యేకంగా 'మిస్సింగ్ క్యాంపులు' ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా తప్పిపోయిన వారిని త్వరగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. భక్తుల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, అందరూ సహకరించి జాతరను సురక్షితంగా నిర్వహించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## కైసర్ నగర్-అలీఫ్ ఇండస్ట్రీస్ రహదారిని పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్/ అక్షరకలం

గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ కు ఆనుకుని ఉన్న ఎలిఫ్ ఇండస్ట్రీస్ కి వెళ్లే రహదారిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలతో, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి సుమారు 20 సంవత్సరాల నుండి ఉందని, ఈ రహదారి ద్వారా కైసర్ నగర్, దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, మహదేవపురం, గాజులరామారం, బాలయ్య నగర్ ల నుండి సుమారు 3000 మంది వరకు డ్యూటీలకు వెళ్తారని, కైసర్ నగర్ కు ఆనుకుని హెచ్ ఏ ఎల్ వెంచర్ ఉందని, ఇందులో ఎలిఫ్ ఇండస్ట్రీకి వెళ్లే రహదారిలో గతంలో ఒక కిడ్నాప్ జరిగిందని, అందుచేత పోలీస్ అధికారులు ఈ రహదారిని మూసివేయడం జరిగిందన్నారు. ఈ మార్గం ద్వారా డ్యూటీలకు వెళ్లే చుట్టుపక్కల కాలనీ వారందరూ ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో ఈ రహదారిని పరిశీలించడం జరిగిందన్నారు. పోలీసు అధికారులతో కూడా మాట్లాడటం జరిగిందని, ఈ విషయాన్ని ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి, సిపి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. అధికారులు ఇలా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాటం గొప్పది: నీలం మధు ముదిరాజ్.. ఘనంగా వడ్డే ఓబన్న జయంతి..



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు గొప్పవని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ నీలం మధు క్యాంపు కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు. నేటి తరం ఆ మహానియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు, ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు మంజలి దస్తగిరి, అశోక్, కుప్పస్వామి, అభిరామ్, భీమయ్య, హనుమత్, మహేష్, ప్రవీణ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒడ్డె ఓబన్న 219 వ జయంతి

యువతలో దేశభక్తి, త్యాగం, సేవా భావనలు పెంపొందించడమే జయంతి వేడుకల లక్ష్యం : అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

దేశభక్తి, త్యాగం, సేవాభావం వంటి విలువలను యువతలో పెంపొందించడమే మహనీయుల జయంతి కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న 219 వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు ముఖ్య అతిధి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన పోరాటం భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో మరువలేనిదని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన మహనీయుడిగా వడ్డే ఉబన్నను గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్పూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు .



బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన జీవితం, చేసిన త్యాగాలు స్పూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, బీసీ సంఘం, రాష్ట్ర అధ్యక్షులుప్రభు గౌడు, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పాటిల్, బి సి యూత్ అధ్యక్షులు గోరుగంటి రమేష్ కుమార్, కుమ్మరి సంఘం అధ్యక్షులు కుమ్మరి సాయిలు, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి, కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వసతి గృహ సంక్షేమ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా జరుగుతున్న ప్రసిద్ద హజ్రత్ ఫతే ఖాన్ దర్గా 141వ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సంగారెడ్డి పట్టణం లోని ప్రసిద్ధ ఫతేఖాన్ దర్గా 141 ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం తో ముగుస్తాయి. శనివారం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫతేఖాన్ దర్గా ను మైనార్టీ నేతలు దర్గా కమిటీ సభ్యులు వక్ఫ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఫతే ఖాన్ బాబా దర్గా లో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.. అనంతరం ఖవ్వాలి కార్యక్రమంలో పాల్గొని అందరికి ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఉర్స్ ఉత్సవాలకు వచ్చిన యాత్రికులతో జగ్గారెడ్డి మాట్లాడారు. యాత్రికులకు భోజన వసతి, మంచి నీళ్లు లాంటి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని దర్గా కమిటీ సభ్యులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హాఫిజ్ షేక్ షఫీ, మొయిజ్ తాహేర్ కూన సంతోష్ కిరణ్ గౌడ్ ,గౌస్ మరియు వక్ఫ్ అధికారులు సంగారెడ్డి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ప్రతాపగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించిన సర్పంచులు

అక్షర కలం షాద్నగర్

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :ఫరూఖ్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా, కంసాన్పల్లి గ్రామాల సర్పంచులు కృష్ణవేణి, హరి నాయక్, గీత యాదయ్య షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ , మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ , పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, శ్యాంసుందర్, వెంకట్రాంరెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి గిరాయ గుట్ట లో జరిగే ప్రతాపగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవం కళ్యాణం జాతరకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రధాన అర్చకులు యాదగిరి చారి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మాజీ వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అపదలో ప్రాణరక్షణ

అరుదైన దీ నెగటివ్ రక్తంతో యువకుడి గుండె ఆపరేషన్ విజయవంతం




అక్షర కలం షాద్నగర్

రంగారెడ్డి జిల్లా షాద్నగర్:అతి అరుదుగా లభించే దీ నెగటివ్ రక్తాన్ని సమయానికి అందించి, మహబూబాబాద్కు చెందిన ఓ యువకుడి గుండె ఆపరేషన్కు అవసరమైన రక్తదానంతో ప్రాణాలు కాపాడిన ఘనత షాద్నగర్కు చెందిన భువనేశ్వర్కు దక్కింది. ఆపదలో ఉన్న యువకుడికి తక్షణమే రక్తం అవసరమని సమాచారం అందగానే, పిలిచిన వెంటనే నిమ్స్ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు భువనేశ్వర్. ఆయన సమయోచిత స్పందనతో ఆపరేషన్ సజావుగా పూర్తై, యువకుడి ప్రాణాలు నిలిచాయి. ఈ సేవను గుర్తించి యువ సత్తా లక్ష్మణ్ కుమార్ గారు భువనేశ్వర్కు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. అవసర సమయంలో ముందుకు వచ్చి ప్రాణదానం చేసిన భువనేశ్వర్ను పలువురు ప్రశంసిస్తూ, ఇలాంటి సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి మానవతా సేవలు మరెందరో అనుసరించాలని, రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని ఈ సంఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

## సమ్మక్క సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందింది:ప్రొఫెసర్ కోదండ రామ్:

హైదరాబాద్: జనవరి 11, ( అక్షర కలం న్యూస్):



మేడారం సమ్మక్క--సారలమ్మ గద్దెలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం. పార్టీ నాయకులతో కలసి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించి, జాతరకు వచ్చిన భక్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందన్నారు. ఈ మహాజాతర ప్రజల ఐక్యతకు, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. సమ్మక్క--సారలమ్మ దీవెనలతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోపగాని శంకరరావు, ధర్మార్జున్ రెడ్డి, అంబటి శ్రీనివాస్, ఆశప్ప, బైరి రమేశ్, రతన్ రావు, మల్లేల రామనాథం, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గ్రీన్ వుడ్ సి.బి.ఏస్.ఇ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మందమర్రి/ చెన్నూరు జనవరి 11 అక్షరకలం ప్రతినిధి:–



మందమర్రి మండలం తిమ్మాపూలోని గ్రీన్ వుడ్ సి.బి.ఎస్. ఇ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ వాతావరణం తలపించే విధంగా సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు , ఉపాధ్యాయలు ముగ్గులు వేసి గొబ్బమలు పెట్టి ఇటుకల పొయ్యి పెట్టి పొంగలి వండారు . విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి సంబరాలలో పాల్గొని సందడి చేశారు. సంబరాలలో భాగంగా విద్యార్థులు ధరించిన వేషా ధారణ రాముడు, కృష్ణుడు, వెంకటేశ్వర స్వామి , పద్మావతి దేవి, గోదాదేవి, అలివేలు మంగమ్మ , కాంతార, హరిదాసులు, సోదమ్మ వంటి వేషాధారణ ఆకట్టుకున్నాయి. భోగి మంటలు చుట్టు నృత్యాలు, ఆట పాటలు, వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు భోగి పళ్ళు పోసి వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. పాఠశాల ఆవరణలో పిల్లలు గాలి పటాలు ఎగురు ఆనందంతో సందడి చేశారు. కార్యక్రమమని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. చంద్రమోహన్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ యొక్క విశిష్ఠతను విద్యార్థులకు మన సాంప్రదాయాలను ,సంస్కృతిని విద్యార్థులకు, రాబోయే తరాలకు పరిచయం చేయాలని ఉద్దేశ్యంతో సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు . ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి. భరద్వాజ నాయుడు ఏ. జి.యం పవన్ కుమార్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఏవో కుద్దూస్, ఉపాధ్యాయి నీ, ఉపాద్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న మంత్రుల బృందం,, తల్లులకు ప్రత్యేక మొక్కులు



తాడ్వాయి : అక్షర కలం

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మ లను మంత్రులు డిప్యూటీ సి ఎం బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క, కొండ సురేఖ, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మిన్,పాయం వెంకటేశ్వర్లు,ఆదివారం వనదేవతలను దర్శించుకున్నారు. ముందుగా పూజరుల సంప్రదాయం గా డోలు వైయిద్యాలతో ఘనంగా గద్దెల వద్దకు స్వాగతం పలికారు. అనంతరం తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ అధికారులు మంత్రుల కు సన్మానించి,లడ్డు ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ రెగా కళ్యాణి, గ్రంధాలయం చైర్మన్ రవి చందర్, కలెక్టర్ దివాకర్ టీ ఎస్, డి ఎస్ పి రవీందర్, సీఐ దయాకర్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్,ఉపాధ్యకులు ఇప్ప నాగేశ్వరావు,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్, తహసీల్దార్ సురేష్ బాబు,మాజీ సర్పంచ్ ఈర్ప సునీల్,జలుపు అనంత రెడ్డి,మాజీ ఎం పి టీ సి బత్తిని రాజు,సిద్దబోయిన జగ్గారావు, కిరణ్, కాకా సారయ్య,రఘుపతి రావు,పూజారి రానా రమేష్,పీరీల వెంకన్న,నార్లపూర్,లింగాల సర్పంచ్లు రవీందర్, కృష్ణ ,ఎస్ ఐ లు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి రథోత్సవం





సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ఆదివారం సంగారెడ్డి లోని పిఎస్ఆర్ గార్డెన్ నుండి శ్రీవైకుంఠపురం వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా సాంప్రదాయ నృత్యాలు ఆటపాటలు డీజే మోతలు డప్పు చప్పుల్ల మధ్య సంగారెడ్డి ప్రజలు రోడ్లకు ఇరువైపులా నిల్చొని స్వామికి భక్తి ప్రపత్తులతో హారతులు ఇచ్చారు. ఈ యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

### – పుష్పగుచ్చాలు అందించి మర్యాదపూర్వక భేటీ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందించి నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని మురారి, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు పసుపులేటి సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఏలూరీ వేణుగోపాల్ రావు, గోసుల నాగేశ్వరరావు, కాకర్ల కళ్యాణ్ చక్రవరి పాల్గొన్నారు.



# ఈ పల్లె సర్పంచులు. సర్పంచులకే సారధులు..





### సర్పంచుల సంఘం నూతన కమిటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మధురాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్నాపురం శివశంకర్ రెడ్డి..

### జిల్లా ఉపాధ్యక్షుడిగా అయ్యవారిపల్లి సర్పంచ్ గోటికె గోపాల్ రెడ్డి..

### జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా మాధవి రామ్ రెడ్డి..

### రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపిక..

### రాష్ట్ర ప్రభుత్వం ముందు సంఘం మూడు డిమాండ్ లు..

### గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం – రాష్ట్ర అధ్యక్షుడు

### రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని విడుదల చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ

అక్షర కలం షాద్నగర్

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :ప్రజల మన్ననలు పొంది నిన్న పల్లెకు ప్రథమ పౌరులై నిలిచారు.. ఈ రోజున సాటి సర్పంచుల మన్ననలు పొంది వారికి సారథులుగా గెలిచారు.. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11వ తేదీలలో రంగారెడ్డి జిల్లా పరిషత్ హాలులో జరిగిన "జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు"లో పెద్ద ఎత్తున హాజరైన సర్పంచుల మధ్య ఈ ఎంపిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా షాద్ నగర్ నియోజక వర్గం మధురాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ లక్నాపురం శివశంకర్ రెడ్డి (శివారెడ్డి), కార్యనిర్వహాక అధ్యక్షురాలుగా మాధవి రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడిగా అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గోటికె గోపాల్ రెడ్డి, అదేవిధంగా జక్క రవీందర్ రెడ్డి, బొప్పిడి గోపాల్ ఎన్నికయ్యారు. ఇక ప్రధాన కార్యదర్శులుగా ఈ .రవి, జే. పద్మకృష్ణ, కార్యనిర్వాహ కార్యదర్శిగా మూడావత్ శీను ఎన్నికయ్యారు. వీరు ఎంపిక జిల్లాలోని ఆ సర్పంచుల సమక్షంలో ఏకగ్రీవంగా జరగడం విశేషం. రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ తదితరులను అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.

### సారధులే వారధులు.. రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ

సారథిగా మాత్రమే కాకుండా అటు ప్రభుత్వానికి, ఇటు సర్పంచులకు వారధిగా నిలిచి ప్రభుత్వం ద్వారా నిధులు సాధించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వెన్నుముకగా నిలవాలని రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సంఘం నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి చెందితే గ్రామాలు సర్వాంగ సుందరంగా తయారవుతాయని, తద్వారా వ్యవసాయం, కుటీర పరిశ్రమలు పెరిగి దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఆయన పేర్కొన్నారు. నాయకులుగా ఎన్నికైన వాళ్ళు చిత్తశుద్ధితో ముందడుగు వేసి సర్పంచ్ల సమస్యలపై పోరాడాలని, గ్రామ ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వాల ద్వారా నిధులు సేకరించే విషయంలో కలిసికట్టుగా పోరాటం చేసేందుకు ముందుకు రావాలని స్పష్టం చేశారు.

### చిత్తశుద్ధితో పనిచేస్తా.. జిల్లా అధ్యక్షుడు మధురాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి ఎన్నిక

సర్పంచులకు నిరంతరం అండగా ఉండి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శివ శంకర్ రెడ్డి (శివారెడ్డి) అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాల సహకారం ఎంతో అవసరం అని, లేదంటే గ్రామాలు అభివృద్ధి చెందడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. అందుకే గ్రామీణ ప్రాంతాలలో సకాలంలో నిధులు అందేలా ప్రభుత్వంతో పోరాటం చేస్తామని ఆయన అన్నారు. తనకు అవకాశం ఇచ్చి ముందుకు నడిపిన సహ సర్పంచులకు, రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### ఆదర్శంగా ముందుకు సాగుతా.. జిల్లా ఉపాధ్యక్షుడు గోటికె గోపాల్ రెడ్డి

అయ్యవారిపల్లి ప్రజలు తనని ఏకగ్రీవంగా ఎన్నుకొని ధైర్యంగా ముందుకు నడిపితే, సహ సర్పంచులు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చి తనకు నాయకత్వాన్ని ఇవ్వడం, రాష్ట్ర కమిటీ దానికి ఆమోదించడం సంతోషకరమని ఆయన అన్నారు. సామాజిక సేవకుడిగా ఇంతకాలం మంచి పేరు తెచ్చుకున్నానని, సర్పంచ్ గా కూడా ఆదర్శవంతంగా ముందుకు సాగి తన గ్రామాన్నే కాకుండా అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా తగిన నాయకత్వంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

### పదవికి న్యాయం చేస్తా.. కార్యనిర్వాహక అధ్యక్షురాలు మాధవి రామ్ రెడ్డి..

తనను నమ్మి ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా ఎన్నికైన మాధవి రామ్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తామని, అదేవిధంగా సహ సర్పంచ్లను కూడా అదే మార్గంలో నడిపించి ఆదర్శంగా ఉంటామని వెల్లడించారు. రాష్ట్ర కమిటీ తీసుకున్న ఏ నిర్ణయాన్ని అయినా ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తామని ఆమె స్పష్టం చేశారు.


## 19న నల్లగొండ బహిరంగ సభను జయప్రదం చేయండి.

### నారి ఐలయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

నాంపల్లి :అక్షర కలం

ఆదివారం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జీపు జాతాను మండల కేంద్రంలో ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా జనవరి నెల మొత్తం పెద్ద ప్రచార క్యాంపెయిన్ చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలను సమీకరించి సమరశీల ఉద్యమాలు చేస్తామని అన్నారు. మోడీ విధానాలు మార్చుకోకపోతే ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సవరణ చట్టం 2025 ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. ఈ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ జయప్రదం చేయాలని కోరారు.గ్రామస్థాయి వరకు ప్రచార జాతలు జనవరి 19న భారీ సభతో ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య,, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, ప్రధాన కార్యదర్శి వట్టికోటి వెంకటయ్య , కోరి లలిత గాదపాక మరియమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ,, యాదయ్య శ్రీకాంత్ అబ్బరెల్లి జిమ్మిలాల్ గురుమూర్తి,లింగస్వామి రాములమ్మ,,సులోచన,తదితరులు పాల్గొన్నారు



## మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం

అక్షర కలం : చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల ఉరుమడ్ల గ్రామంలో మండల స్థాయి కబడ్డీ మరియు వాలీబాల్ పోటీలను తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ కుమార్ రెడ్డి సహకారం కీ.శే.సోమనబోయిన నాగేష్ జ్ఞాపకార్థంగా ఆటల పోటీలను నిర్వహించారు.. ఈ ఆటల పోటీలను గ్రామ సర్పంచ్ సాగర్ల భాను శ్రీ భిక్షం, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్ తో కలిసి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సాగర్ల భాను యూత్ సభ్యులకు ఉచితంగా వాలీబాల్ మరియు నెట్ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కీ.శే. సోమనబోయిన నాగేష్ జ్ఞాపకార్థం గా గ్రామంలోని ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని క్రీడలు శారీరక మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతతా కల్పిస్తాయని అన్నారు. కావున యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాన్నారు. క్రీడల వల్ల గ్రామంలోని ఐక్యత భావం పెరుగుతుందని ప్రతి ఒక్కరు ఆటలు ఆడి తమ యొక్క ప్రతిభను నిరూపించుకోవాలని క్రీడాకారులకు, యువతకు తెలియజేశారు ఈ కార్యక్రమమం లో వార్డు సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురశీ రాము, మేడబోయిన శ్రీను స్వాతి, మర్రి పూలమ్మ,జనపాల శ్రీను, ఎలిమినేటి హరీ ప్రసాద్, వనమా వెంకటేశ్వర్లు, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, మర్రి రమేష్, గుత్తా రవీందర్ రెడ్డి, జనపాల గణేష్,సోమనబోయిన వెంకటేష్ ,బెలిజ పరమేష్, వ్యాయామ ఉపాధ్యాయుడుజకొండా పాల్గొన్నారు.

### ఆంగ్లేయులను ఎదిరించిన యోధుడు వడ్డే ఓబన్న –పెద్ద బుద్ధుల సతీష్ సాగర్

కుత్బుల్లాపూర్/



తెల్లదొరల అణచివేతకు ఎదురొడ్డి పోరాటం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొంపల్లి సర్కిల్ బిజెపి అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆదివారం కొంపల్లి డివిజన్ పరిధిలోని ఉమామహేశ్వర కాలనీ, కొంపల్లి ప్రధాన రహదారిలో, ఒడ్డెర కుల సంఘం ఆధ్వర్యంలో ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ అధ్యక్షులు పెద్దబుద్ధుల సతీష్ సాగర్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న దేశభక్తి, త్యాగనిరతి మనకు, భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశకం అని, కొంపల్లి డివిజన్ పరిధిలోని వడ్డెర కుల బంధువులకు ఎల్లవేళల భారతీయ జనతా పార్టీ వెన్నంటి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కొంపల్లి డివిజన్ బీజేపీ నాయకులు చక్రధర్, శంకర్ నాయక్, మధు, ఉప్పరి మహేందర్ సాగర్, రాంరెడ్డి, తిరుపతి, శ్రీనివాస్ వడ్డెర కుల పెద్దలు నాగయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, బాలయ్య, వెంకటేష్, ప్రముఖులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు నిరంతరం పర్యవేక్షణ : అడిషనల్ ఎస్పీ రమేష్





**అక్షర కలం : చిట్యాల**

65వ నెంబర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు నిరంతరం డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామని నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో 65వ నంబర్ జాతీయ రహదారిపై జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశాల మేరకు నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ను పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం రోజున నలగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ, రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ఇరువురు చిట్యాల మండల పరిధిలో ఉన్న పలు బ్లాక్ స్పాట్లను పర్యటించి డ్రోన్ కెమెరా ద్వారా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద కాపర్తి, చిట్యాల ట్రాఫిక్ ఎక్కడ కూడా అంతరాయం కలగకుండా క్రింది స్థాయి సిబ్బందిని కి తగు సూచనలు చేసి ట్రాఫిక్ కు నియంత్రిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా యాక్సిడెంట్లు జరిగిన, ఇతర ప్రమాదాలు ఏమైనా జరిగిన ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా 24 గంటల పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తూ జాతీయ రహదారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదివారం రోజున ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహన రాకపోకలు సజావుగా జరుగుతున్నాయని , ఎక్కడ కూడా అంతరాయం లేకుండా ట్రాఫిక్ కు పోలీస్ సిబ్బంది క్లియర్ చేస్తున్నారని అన్నారు. ఈ పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సీఐ నాగరాజు, నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవరావు, చిట్యాల ఎస్ఐ, మామిడి రవికుమార్, కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం... ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి.

**అక్షర కలం నాగార్జునసాగర్ :--**



ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే అన్నారు,ఆదివారం నాడు నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా 8 కోట్ల వ్యయంతో పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద నుంచి జెన్కో చిల్డ్రన్స్ పార్క్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి ,ఓబీసీ నాయకులు జంగన్న పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొండ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు,ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు 40 ఫీట్ల వెడల్పు రోడ్ల వల్ల వ్యాపారు దారుణ దుకాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగదని, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు,నందికొండ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి,పర్యాటక కేంద్రంగా మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు ,వార్డులో డ్రైనేజీ,సిసి రోడ్లు విద్యుత్ సౌకర్యాల కొరత లేకుండా పట్టణంలో ఉన్న సమస్యలు పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు,పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు,ముఖ్యంగా డ్యాం సందర్శనకు వచ్చే పర్యాటకులతో పాటు,స్థానిక పట్టణ ప్రజలు గుంతల రోడ్లతో పడుతున్న ఇబ్బందులను గమనించి నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మిస్తున్నామన్నారు,రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణు ప్రాజెక్టు వివరాలను వెల్లడిస్తూ,ఈ రహదారిని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం,ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ రహదారిని 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నాం అలాగే వర్షపు నీరు నిలవకుండా రోడ్డుకు ఇరువైపులా శాశ్వత డ్రైనేజీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నాం,రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, రహదారి మధ్యలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు .నందికొండ పర్యాటక ప్రాంతం కావడంతో,ఇలాంటి విశాలమైన రోడ్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి కొత్త శోభ రానుందని వెల్లడించారు,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ...

**అక్షర కలం నాగార్జునసాగర్ :-**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 1999-2000 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తాము చదువుకునే రోజుల్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు తమ కుటుంబాలతో సహా కలిసి పాల్గొని ఆటలు, పాటలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మేడారంలో భక్తజన సంద్రం

**పార్కింగ్ స్థలలకు వాహనాలు తరలింపు**

**ట్రాఫిక్ సమస్య తేలేత్తకుండా భారీ బందోబస్త్**

**జంపన్న వాగు లో పుణ్యస్థానాలు**

**తల్లులకు ప్రత్యేక మొక్కలు**

**తాడ్వాయి : అక్షర కలం**



ఆదివాసీల ఇష్ట దైవాలైన మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి అదివారం వేలాదివానాల్లో మేడారం తరలివచ్చారు. వివిధ ప్రాంతాలైన హైదరాబాద్ నల్గొండ కరీంనగర్ వరంగల్ ఖమ్మం రంగారెడ్డి మహబూబాబాద్ మహబూబ్నగర్ ఛత్తీస్గడ్ జార?ండ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ల నుంచి వేలదిగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్థనాలు ఆచరించి తడి బట్ట స్థానాలతో గద్దెల వద్దకు చేరుకొని తల్లులకు పసుపు కుంకుమ పూలు పండ్లు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర పరిసర ప్రాంతాలైన మ్యూజియం చిలకల గట్టు సార్లమ్మ గుడి తదితర ప్రాంతాలను సందర్శించారు అనంతరం కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు తల్లులకు నైవేద్యంగా కోళ్లను మేకలను సమర్పించి వంటలు చేసుకుని తిని విడిది చేసి తిరిగి వెళ్లారు.ఈ సందర్బంగా భక్తులకు ట్రాఫిక్ సమస్య తేలేత్తకుండా పస్రా సి ఐ దయాకర్,తాడ్వాయి ఎస్ ఐ లు జగదీశ్, కమలాకర్ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. అదేవిదంగా ఎండోమెంట్ అధికారులు జగదీశ్, రమాదేవి,వీరన్న,ధనుంజయ్ భక్తులకు సేవలు అందించారు.

**ఒకపక్క అభివృద్ధి పనులు మరోపక్క భక్తుల మొక్కులు**

మహా జాతర ఇంకా నెల రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ముందస్తుగా భక్తులు లక్షలాదిగా తరలివచ్చి మొక్కలు తీర్చుకుంటున్నారు. ఒకపక్క అభివృద్ధి పనులు జరుగుతుంటే మరోపక్క భక్తుల మొక్కులు కొనసాగుతున్నాయి. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అభివృద్ధి పనులు చేస్తుండగా రాయిని చదును చేస్తున్న సమయంలో దుమ్ము ధూళితో భక్తులు ఊపిరి పీల్చుకోలేకపోతున్నట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క భక్తులు ఇబ్బందుల పడుతూనే దర్శించుకుంటున్నారు.ఈ దుమ్ము ధూళితో పాటు రోడ్ల విస్తరణలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఇంకా కొనసాగుతున్నడంతో రావడానికి భక్తులు నానా పాట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎట్ల వెళ్లాలో సరైన పద్ధతిగా లేక భక్తులు కిలోమీటర్ మేర వాహనాలను ఆపి పార్కింగ్ స్థలాన్ని పంపించడంతో వయసు మీరిన భక్తులు కాలినడక రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు భక్తులు తెలిపారు.

**మంత్రి సీతక్క, కలెక్టర్,ఎస్పీల పర్యవేక్షణ**

మా జాతర దగ్గర పడుతున్నంతో మంత్రి సీతక్కతో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండ సురేఖ అడ్లూరు లక్ష్మణులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పుడెప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు వారితోపాటు,జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ప్రతిరోజు జాతరలో కలియ తిరుగుతూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేయాలని నత్తనడకన సాగుతున్నడంతో భక్తులు ఇబ్బందులు తప్పడం లేదు అధికారులను ఆదేశిస్తున్నారు అభివృద్ధి పనుల విషయంలో వేగంగా చేయాలని కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో పాటు కాంట్రాక్టర్లను ఆదేశిస్తున్నారు అయినా కూడా కొన్ని పనులు నత్తనాల సాగుతున్నడంతో భక్తులు ఇబ్బందులు తప్పడం లేదు.

**నాలుగు వందల మంది పోలీస్లతో భారీ బందోబస్తు**

కట్టుదిట్టమైన భద్రతతో భక్తులకు ప్రశాంతంగా దర్శనశీ

ఒక వైపు ఆలయ నిర్మాణ పనులు మరో వైపు భక్తుల దర్శనం

**పక్కా ప్రణాళికతో ట్రాఫిక్ క్లియరెన్స్, క్రౌడ్ నిర్వహణ**

మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయానికి జాతరకు నెలరోజుల ముందే ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.సుమారు 400 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, అదనపు ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, అదనపు ఎస్ పీ సదానందం, ఏఎస్పీ మనన్బట్, డీఎస్పీ రవీందర్, పస్రా సి ఐ దయాకర్, మేడారం తాడ్వాయి ఎస్ ఐలు కమలాకర్, జగదీశ్ మధుకర్ జిల్లాలోని అన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు బందోబస్తులో పాల్గొన్నారు.ప్రస్తుతం ఆలయ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నప్పటికీ, ముందస్తు ప్రణాళికతో పోలీసులు సమర్థవంతంగా జనసందోహాన్ని నియంత్రించారు. ప్రత్యేకంగా రూపొందించిన ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళిక ద్వారా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎస్ పి చర్యలు తీసుకున్నారు.భక్తులకు సాఫీగా,ప్రశాంతంగా దర్శనం కల్పించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించారు.

# ఓటరూ..."మీ పేరుందా".?

**అభ్యంతరాలకు ముగిసిన గడువు**

**7 మున్సిపాలిటీల పరిధిలో 1633 అభ్యంతరాలు**

**అత్యధిక అభ్యంతరాలు వచ్చింది నందికొండ మున్సిపాలిటీలో 367**

**అత్యల్పగా వచ్చింది చండూరు మున్సిపాలిటీలో 128**

**మొత్తం ఓటర్లు 310459 మంది**

**పురుషులు 150606, మహిళలు 159777, ఇతర ఓటర్లు 71**

**నేడు తుది ఓటర్ జాబితా ప్రచురణ**

**అభ్యంతరాలన్ని పరిష్కరించామని అదనపు కలెక్టర్లకు తెలిపిన కమిషనర్లు**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లా లో మున్సిపాలిటీల ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో మొత్తం ఎనిమిది మున్సిపాలిటీలు ఉండగా నకిరేకల్ మినహా ఏడు మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అధికారులు ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటు వేయాలనుకుంటున్నారా.. అయితే జాబితాలో పేరు ఉందో లేదో తెలుసుకోవడం ముఖ్యం. 2025 అక్టోబర్ 1 వరకు ఓటరుగా నమోదు చేసుకున్న వారికే ఓటు హక్కుకు అవకాశం కల్పించారు. దీంతో ఓటర్లు తమ పేర్లు చూసుకునే పనిలో ఉన్నారు. ఇందులో పలు తప్పులు నమోదయ్యాయి. ఒక వార్డులోని వారు మరో వార్డు జాబితాలోకి, మరి కొందరివి రెండు, మూడు వార్డుల్లో నమోదయ్యాయి. మరోవైపు జాబితాలో ఉన్న పేర్లు పోర్టల్ లో కనిపించకపోవడంతో.. అయోమయానికి గురవుతున్నారు. ఈమేరకు ఎన్నికల సంఘం అభ్యంతరాలు తెలిపే అవకాశం కల్పించింది. ఇప్పటికే ఎన్నికల బరిలో నిలవాలనుకునే అభ్యర్థులుఓటరు జాబితాతో ఇంటింటికీ తిరుగుతూ తప్పొప్పులను గుర్తిస్తున్నారు. అభ్యంతరాలపై లిఖిత పూర్వకంగా మాత్రమే సమర్పించాలి. అభ్యంతరాల స్వీకరణకు గడువు ఆదివారం తో ముగిసిపోయింది. యువతీ, యువకులు స్పందించి జాబితాలో పేర్లను చూసుకుని సరి చేయించుకోవాల్సిన అవసరముంది.

**లిఖితపూర్వకంగా మాత్రమే...**

ద్వారా ఓటర్ల పేర్లు సరిచూసుకోవచ్చు. పోర్టల్లో మెనూ ఆప్షన్ ఎంచుకుని డౌన్లోడ్ ఓటరు స్లిప్ పై ఎపిక్ ఐడిని ఎంచుకోవాలి. ఇందులో జిల్లా, పురపాలక, వార్డు, ఎపిక్ నంబరు నమోదు చేస్తే వివరాలు కనిపిస్తాయి. జాబితాలో పేరులేని వారు పురపాలికల్లో అభ్యంతరాలు తెలిపేందుకు కార్యాలయానికి వెళ్లి లిఖితపూర్వకంగా అభ్యంతరాలను అందజేశారు. అదికారులు సవరించి నేడు తుది ఓటరు జాబితాను ప్రదర్శించనున్నారు.

**నేడు తుది జాబితా..**

ఇప్పటికే స్వీకరించిన అభ్యంతరాలపై అధికారులు సవరణలు చేస్తున్నారు. నల్గొండ జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల పరిధిలోని అధికారులు ఓటరు తుది జాబితా కసరత్తు ముమ్మరం చేశారు. ఒక కుటుంబసభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ బూత్లలో ఉంటే వరుసగా ఒకే బూత్లో ఉండేలా సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక వార్డు ఓటరు మరో వార్డులోకి వెళ్లడం, మరణించిన వారి పేర్ల తొలగింపుతోపాటు ఇతర అభ్యంతరాలను క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేసిన అనంతరం జాబితాలో మార్పులు, చేర్పులు చేస్తున్నారు. వార్డు అధికారులతోపాటు సిబ్బందితో చేస్తున్నారు. సవరణలను వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను రూపొందించి నేడు ప్రచురితం చేసేందుకు సిద్ధమయ్యారు.

**1633 అభ్యంతరాలు.....**

నల్లగొండ జిల్లాలోని ఎన్నికల నిర్వహించే ఏడు మునిసిపాలిటీలలో గడువు ముగిసే చివరి రోజు అయిన ఆదివారం నాటికి మొత్తం 1633 అభ్యంతరాలు వచ్చాయి. అందులో చండూరు మున్సిపాలిటీకి సంబంధించి 128, చిట్యాల 338, దేవరకొండ 172, హాలియా 188, మిర్యాలగూడ 192, నల్లగొండ 248, నందికొండ 367 అభ్యంతరాలు వచ్చాయి. వీటిలో అత్యధికంగా నందికొండ మున్సిపాలిటీకి సంబంధించి 367 అభ్యంతరాలు రాగా అతి తక్కువగా చండూరు మున్సిపాలిటీకి 128 అభ్యంతరాలు వచ్చాయి.

**-మొత్తం ఓటర్లు 310459.....**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డులు ఉండగా 11370 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 5652 ఉండగా మహిళా ఓటర్లు 5717, ఇతర ఓటర్లు ఒక్కరు ఉన్నారు. అదేవిధంగా చిట్యాల మున్సిపాలిటీకి సంబంధించి 12 వార్డులకు గాను 12118 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 5929, మహిళా ఓటర్లు 6188, ఇతర ఓటరు ఒకరు ఉన్నారు. దేవరకొండ మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డులు ఉండగా 23961 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 11702, మహిళా ఓటర్లు 12258, ఇతర ఓటరు ఒకరు ఉన్నారు. హాలియా కు సంబంధించి 12 వార్డులు ఉండగా 12801 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 6270 పురుష ఓటర్లు, 6529 మహిళా ఓటర్లు, ఇతర ఓటర్లు ఇద్దరు ఉన్నారు. మిర్యాలగూడ కు సంబంధించి 48 వార్డులు ఉండగా 93020 ఓటర్లు ఉన్నారు. అందులో 45128 పురుష ఓటర్లు, 47 878 మహిళా ఓటర్లు, ఇతర ఓటర్లు 14 మంది ఉన్నారు. నందికొండ కు సంబంధించి 12 వార్డులు ఉండగా 13 52 1 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 6441 పురుష ఓటర్లు, 7079 మహిళా ఓటర్లు, ఒక ఇతర ఓటరు ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులో ఉండగా 1,43,668 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 69484 పురుష ఓటర్లు, 74128 మహిళా ఓటర్లు, 248 ఇతర ఓటర్లు ఉన్నారు. అయితే నల్లగొండ మున్సిపాలిటీ ఇటీవలే మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు కావడంతో మిగతా మున్సిపాలిటీలతో కలిపి ఎన్నికలను నిర్వహిస్తారా లేక కార్పొరేషన్ ఎన్నికలతో కలిపి ఎన్నికలను నిర్వహిస్తారా అనేది తేలాల్సి ఉంది.

**అభ్యంతరాలకు పరిష్కారం....**

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వున్నా ఏడు మున్సిపాలిటీల పరిధిలో వచ్చిన అభ్యంతరాలు అన్నింటిని పరిష్కారం చేశామని ఆయా మున్సిపల్ కమిషనర్లు జిల్లా అదనపు కలెక్టర్లకు తెలిపారు. ఆదివారం జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి లు మున్సిపల్ కమిషనర్లు, ఎలక్షన్ డిటీలు, సంబంధిత సూపరింటెండెంట్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై ఆరా తీశారు. ఎన్ని అభ్యంతరాలు వచ్చాయి.? ఎన్ని పరిష్కరించబడ్డాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్లు వచ్చిన అభ్యంతరాలు అన్నింటిని పరిష్కారం చేశామని అదరపు కలెక్టర్లకు తెలియజేశారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955